

2వ పేజీలో..


జీవితాన్నే అంకితం చేసిన గొప్ప వ్యక్తినే ప్రొఫెసర్ జయశంకర్

కలెక్టర్ ఎం. హనుమంతరావు


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 07, ఆగస్టు 2025 | 16 పేజీలు



- దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం
- ఏళ్ల తరబడి పథకాలు వర్తించక అవస్థలు
- కొత్త రేషన్ కార్డుదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటున్న అధికారులు
- కలెక్టరేట్, మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు

2 లో..

# ఇక ప్రభుత్వ పథకాలు.. వర్తింపు

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

రేషన్ కార్డుల కోసం దశాబ్ద కాలంగా ఎదురు చూశారు. ఎన్నో పర్యాయాలు దరఖాస్తులు చేసుకున్నారు. రాకపోవడంతో ఆశలు వదులుకున్నారు. ప్రభుత్వ పథకాలు వర్తించక నష్టపోయారు. అర్హత ఉండి కూడా ఏమి చేయాలో అర్థం కాక ఆర్థికంగా నష్టపోక తప్పలేదు. ఏ ఒక్క ప్రభుత్వ పథకాన్ని కూడా పొందలేక ఆవేదన చెందారు. పక్క వారు ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటున్న క్రమంలో తమకు అర్హత ఉండి కూడా పొందలేకపోవడంతో వారి బాధ వర్ణనాతీతం. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను జారీ చేసి పేదలకు ఎంతో ప్రయోజనాన్ని కల్పించింది. జూలై 14న సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షలకు పైగా లబ్ధిదారులకు ప్రయోజనం కలిగింది. కొత్త రేషన్ కార్డులను పొంది ప్రభుత్వ పథకాలను స్వీకరించేందుకు అర్హత సాధించారు. రేషన్ కార్డుల పంపిణీ

# ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని 20 శాతానికి తీసుకురావాలి

- ఇందిరమ్మ ఇండ్ల బాధ్యత అందరిది
- తహసిల్దార్లు ఎంపీడీవోలు చొరవ తీసుకోవాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

కేతేపల్లి. ప్రభాతవార్త .ఆగస్టు 6

ఈనెల 13 నాటికి నకిరేకల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని 20 శాతానికి తీసుకురావాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె కేతేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో నకిరేకల్ నియోజక వర్గ పరిధిలోని ఎంపీడీవోలు,

2వ పేజీలో..

ప్రభుత్వానికి ఏకంగా పంగనామాలు పెడుతూ దర్జాగా యాదాద్రి భువనగిరి జిల్లాలో కొంతమంది రైస్ మిల్లర్లు దిగుమతి చేసుకున్న ధాన్యాన్ని అనకొండలా మింగుతూనే ఉన్నారు. కంచె చేను మేసిందన్న చందనంగా జిల్లా పౌరసరఫలమ శాఖలో పనిచేసే ఓ ఉద్యోగి అక్రమార్కులకే కొమ్ముగాస్తు ప్రభుత్వ ఆదాయానికి కోట్లల్లో గండి కొట్టిస్తున్నారు.ఈ అధికారి అండదండలతో జిల్లాల కొంతమంది మిల్లర్లు అక్రమ మార్గాన్ని ఎంచుకొని సీఎంఆర్ ఇవ్వకుండా ఎగనామా పెడుతున్నారు.

భువనగిరి, ప్రభాతవార్త :



# ఇప్పుడైనా దిగమింగిన ధాన్యాన్ని.. కక్కించేనా

2 లో..

- అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నదే సివిల్ సప్లై శాఖ ఉద్యోగినే..!
- కూపి లాగేందుకు రంగంలోకి దిగిన విజిలెన్స్ శాఖ
- వరుస కథనాలతో అనేక అక్రమాలు వెలుగులోకి
- జిల్లాలో రెండో రోజు కొనసాగుతున్న విజిలెన్స్, టాస్క్ ఫోర్స్ బృందాల తనిఖీలు
- ఉక్కిరి బిక్కిరి అవుతున్న అక్రమార్కులు

## ప్రభుత్వ ఆదాయానికి కోట్లలో ఎగనామం

వచ్చిన ధాన్యాన్ని అధిగమింగడం సివిల్ సప్లై శాఖలో సర్వసాధారణమేనని, దీనికి మీరు కంగారుపడిన పడాల్సిన పనిలేదని, అన్ని పనులను తానే కమిషనర్ కార్యాలయం స్థాయిలో చక్కపెడత్నానటూ సదరు ఉద్యోగి సీఎంఆర్ ఇవ్వకుండా పంగనామాలు పెడుతున్న కొంతమంది మిల్లర్లతో పెద్ద మొత్తంలో డీల్ కుదుర్చుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.



## ఇప్పుడైనా దిగ మింగిన ధాన్యాన్ని కక్కించేనా

### (మొదటి పేజీ తరువాయి..)

గత కొంతకాలంగా పౌరసరఫరాల శాఖలో ఈ ఉద్యోగి రాష్ట్ర ఉన్నతాధికారులతో మంచి పరిచయాలు ఉన్నాయటూ పక్క జిల్లాలో మీలాగానే ధాన్యాన్ని కాజేసిన మిల్లర్లు చట్టంలోని లొసుగులు అడ్డం పెట్టుకొని ఎలా అయితే బయటపడుతున్నారో అందుకు సంబంధించిన జీవో ప్రతులను సైతం తెప్పించి కోట్లలో ధాన్యాన్ని మింగిన మిల్లర్లకు అందిస్తూ అక్రమ సంపాదనకు ఎగబడుతున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. చివరకు అక్రమార్కులపై కొరడా జలుపించడానికి రంగంలోకి దిగి ఉన్నతాధికారులకు నివేదికలిచ్చే విజిలెన్స్ శాఖ అధికారుల తో సైతం రాజి కుదుర్చుతానంటూ మరో అడుగు ముందుకు వేసి మిల్లులో ధాన్యాన్ని మాయం చేసిన కొంతమంది అక్రమార్కులతో చర్చలు జరుపుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది .గతంలో కూడా ఇలా ధాన్యాన్ని మాయం చేసిన కొంతమంది మిల్లర్లపై కేసు నమోదు అవుతే రాజీ కుదుర్చానని కుండ బద్దలు కొట్టి తేల్చి చెపుతుండడంతో ఇక్కడ ఈ ఉద్యోగి సివిల్ సప్లై శాఖలో ఏ మేరకు చక్రతీపుతున్నాడో ఇట్టే అర్థమవుతుంది.

**మరిన్నిఅక్రమాలు వెలుగులోకి....**

బోగస్ రైతులను సృష్టించి కొనుగోలు కేంద్రాలకు దాన్యం తేకపోయినా ఏకగా తూకం వేసినట్లు సదర్ ధాన్యం మిల్లులో దిగినట్లు ట్రాక్ షీట్లు తయారుచేసిన అక్రమార్కుల సంఘటన మరువక ముందే ఇదే జిల్లా పరిధిలోని బీబీనగర్ మండలంలో కొన్ని కొనుగోలు కేంద్రాల్లో మరిన్ని అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఏకంగా విజిలెన్స్ శాఖ అధికారులకు సమాచారం చేరింది . ఇప్పటికే రాష్ట్ర పౌర సరఫరాశాఖ విజిలెన్స్ బృందం జిల్లాలో పర్యటించి అక్రమాలు జరగడానికి ఎక్కడ బీజం పడ్డాదో వాటిని గుర్తించడంతోపాటు అందులో పాలుపంచుకున్న అధికారుల,వ్యక్తుల పాత్ర ఎంత మేర ఉందో ఆరా తీసే పనిలో నిమగ్నమయ్యారు . ధాన్యము మిల్లులో దిగకపోయినా దిగినట్లు ట్రక్ షీట్ తయారు చేయడం వెనక ఎవరి పాత్ర ఉన్న వదలకుండా పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నట్లు సమాచారం . ఈ పరిస్థితి జిల్లాలో ఏడు నుంచి ఎనిమిది మిల్లుల్లో చోటుచేసుకుందని విజిలెన్స్ శాఖ గుర్తించినట్లు విశ్వసనీయంగా తెలిసింది . కొంతమంది మిల్లర్ల అక్రమాల బాగోతలపై ఇటీవల వార్తా దినపత్రికలో వరుస కథనాలతో అనేక వివరాలను వెలుగులోకి తెచ్చిన విషయం పాఠకులకు విధితమే. రెండో రోజు కొనసాగుతున్న అధికారుల తనిఖీలు..మిల్లులో చోటు చేసుకున్న అక్రమాలను వెలికి తీసేందుకు పౌర సరఫరాల శాఖ రాష్ట్ర విజిలెన్స్ విభాగం, టాస్క్ ఫోర్స్ బృందాలు వేరువేరుగా తనిఖీలు చేశారు .బుధవారం జిల్లా కేంద్రంలోని సివిల్ సప్లై కార్పొరేషన్ శాఖలో అక్రమాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.అంతా పక్కదారే...ప్రభుత్వానికి రావాల్సి కస్టం మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) పక్కదారి పడుతోంది. ప్రభుత్వం నుంచి తీసుకున్న ధాన్యానికి సంబంధించి మిల్లర్లు కొందరు సీఎంఆర్ ఇవ్వకుండా బియ్యాన్ని కాకినాడ పోర్టుకు తరలించి విదేశాల్లోవిక్రయించి రూ.కోట్లు అర్జిస్తున్నారు. ప్రభుత్వం వేలం వేసిన 29 వేల342 మెట్రిక్ టన్నుల ధాన్యం మాయం చేసిన మిల్లర్ల ఆక్రమాలపై విజిలెన్స్ విభాగం విచారణ జరుగుతుంది.జనవరిలో అధికారులుఆయా మిల్లుల్లో తనిఖీ చేసినప్పుడు కూడా ధాన్యంక్షేత్రస్థాయిలో లేవని తేలింది. కొంతమంది అధికారులు అండదండలతోనే 202223నుంచి 202425 యాసంగి సీజన్ వరకుఇవ్వాల్సిన సీఎంఆర్ ఇవ్వకపోగా, అందులోకొంత వేలం వేసిన ధాన్యానికి సంబంధించి ధాన్యాన్ని కూడా అప్పగించకుండా, డబ్బులుఇవ్వకుండా ప్రభుత్వానికి సుమారుగా రూ. 140 కోట్ల ఆదాయానికి గండి కొట్టారఆ్నరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా ప్రభుత్వం మిల్లులో నిల్వ ఉన్న 1లక్ష 86 వేల 181 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని వేలం వేశారు. ఇందులో కొంత దాన్యాన్ని వేలంలో కొనుగోలు చేసిన వ్యక్తి తీసుకుపోయారు .జిల్లాలో మరో 29 వేల 342 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లుల వద్ద ఆచూకీ లేకుండా పోయింది. ఇందులో జిల్లా కేంద్రానికి సమీపంలోని మంలానికి చెందిన ఓ మిల్లుకు 202223 రబీ సీజన్ ప్రభుత్వం వేలం వేసిన ధాన్యానికి సంబంధించిన 11162 మెట్రిక్ టన్నుల ధాన్యం, మాయమైంది .గతేడాది ఆ మిల్లుల్లో మిగిలి ఉన్న ధాన్యాని ప్రభుత్వం వేలం వేయడంతో 13,789 క్వింటాధాన్యాన్ని కొనుగోలుదారుడు తీసుకెళ్లారు. పోచంపల్లి ప్రాంతానికి చెందిన మిల్లులో 2024 మెట్రిక్ టన్నుల ధాన్యం,మరో మిల్లులో 1818 మెట్రిక్ టన్నుల ధాన్యం మాయమైంది.

చౌటుప్పల్ ప్రాంతానికి చెందిన మరో మిల్లులో 12 54 మెట్రిక్ టన్నుల ధాన్యం, వలిగొండ ప్రాంతాన్ని చెందిన మరో మిల్లులో 1167 మెట్రిక్ టన్నుల ధాన్యం, బీబీనగర్ ప్రాంతానికి చెందిన మరో మిల్లులో 10 55 మెట్రిక్ టన్నుల ధాన్యం మాయమైనట్లు విజిలెన్స్ అధికారులకు గణాంకాలు చేరాయిధాన్యం మాయం అయిందన్న ఆరోపణలుఉన్నాయి.

ఆలేరు నియోజకవర్గం లోని ఓ మిల్లులోనూ 2999 మెట్రిక్ టన్నుల ధాన్యం, భువనగిరి సమీపంలో 6069 మెట్రిక్ టన్నుల ధాన్య పక్కదారి పట్టించారని తెలుస్తోంది. అలాగే 2023 24 రబీ సీజన్ కు సంబంధించిన 56 ఏసీకెలకు సంబంధించిన సీఎంఆర్ పెండింగ్ లో ఉంది. 2024 25 ఖరీఫ్ సీజన్ లో 48135 మెట్రిక్ టన్నుల టన్నుల సీఎంఆర్ పెండింగ్ లోనే ఉంది. 2024 25 రబీ సీజన్ లో 2,06,810 మెట్రిక్ టన్నుల సీఎం ఆర్ పెండింగ్ లో ఉన్నట్లు తెలుస్తుంది.!!

## ఇక ప్రభుత్వ పథకాలు వర్తింపు

### (మొదటి పేజీ తరువాయి..)

నిరంతర ప్రక్రియగా పేర్కొనడంతో ఇంకా అర్హులు దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ పథకాలైన గృహజ్యోతి, మహాలక్ష్మి, ఇందిరమ్మ గృహాలను పొందేందుకుగాను కొత్తగా రేషన్ కార్డులు పొందిన వారంతా దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వము ఆయా జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో జిల్లా కలెక్టరేట్, మున్సిపల్, మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. కొత్తగా రేషన్ కార్డులు పొందిన వారి నుండి మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తూ ప్రభుత్వ పథకాలు వారికి వర్తించేలా అధికారులు చర్యలు చేపట్టారు. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు 23 మండలాలు, ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 868 గ్రామపంచాయతీలు, 33 మండలాలు, 8 మున్సిపాలిటీలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీలు 17 మండలాలు, ఆరు మున్సిపాలిటీలు ఉన్నాయి. కలెక్టరేట్ల తో పాటు మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో కొత్తగా24,082 మంది రేషన్ కార్డులను పొందారు. ఇప్పటివరకు జిల్లాలో 3,26,057 రేషన్ కార్డులు ఉన్నాయి. గృహ జ్యోతి కింద 1,80,607 మంది లబ్ధి పొందుతున్నారు. మహాలక్ష్మి ్మ పథకం కింద 1,62,718 మంది లబ్ధి పొందుతున్నారు. సంక్షేమ పథకాలు పొందాలంటే రేషన్ కార్డు ప్రామాణికం కావడంతో రేషన్ కార్డుల కోసం పది సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం వారి బాధలను తీర్చింది. అన్ని గ్రామాలలో కార్డుల పంపిణీ పూర్తి చేశారు. ప్రజా పాలన సేవా కేంద్రాల్లో కూడా దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు అంటున్నారు. అవకాశాన్ని కార్డులు పొందిన వారంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధికారులు కోరుతున్నారు. గృహజ్యోతి కింద 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్లు పొందుతున్న సంగతి తెలిసిందే. అదేవిధంగా ఇందిరమ్మ గృహాల నిర్మాణం కూడా కొనసాగుతుంది. పైలెట్ ప్రాజెక్టు కింద మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఇందిరమ్మ గృహాల నిర్మాణము కొనసాగిస్తున్నారు. రేషన్ కార్డులు రావడంతో మరి కొంతమంది ఇందిరమ్మ గృహాలు పొందనున్నారు. ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 గృహాలను ప్రభుత్వము కేటాయించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. ఆయా నియోజకవర్గాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాల్లో గృహాల నిర్మాణం జరుగుతుంది. కాగా ప్రతి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి నమూనాలను నిర్మించాలని ప్రభుత్వము నిర్ణయించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా జిల్లాలోని 23 మండలాల గాను 19 మండల కేంద్రాల్లో ఇందిరమ్మ ఇంటి నమూనాలను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికీ 14 మండలాల్లో ఇంటి నమూనాలు పూర్తి చేశారు. నాగారం, మద్దిరాల, ఆత్మకూర్ ఎస్, చింతలపాలెం మండలాల్లో నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇందిరమ్మ ఇల్లు ఎలా ఉంటుందో లబ్ధిదారులు ప్రత్యక్షంగా మండల కేంద్రంలో చూసి అందుకు అనుగుణంగా గృహాలను నిర్మించుకోవాల్సి ఉంటుంది. 400 నుంచి 600 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మాణము పూర్తిచేసి నమూనా రూపొందించారు. దీని ప్రకారం లబ్ధిదారులు ఇందిరమ్మ గృహాలను నిర్మించుకోవాలి. జిల్లాలో నిలిచిపోయిన ఐదు చోట్ల ఇందిరమ్మ ఇంటి గృహాల నమూనాల నిర్మాణము ఆగస్టు 15 నాటికి పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు. కాగా భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు యుద్ధ ప్రాతిపదికపై చర్యలు చేపట్టారు. ఆగస్టు 15 నాటికి దరఖాస్తులను పరిష్కరిస్తామని ప్రభుత్వము ప్రకటించింది. కానీ పరిష్కారంలో జాప్యం జరుగుతుంది. రెవెన్యూ సదస్సులు నిర్వహించి గ్రామాల్లో అధికారులు దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. జిల్లావ్యాప్తంగా 47,462 దరఖాస్తులు రాగా ఇప్పటివరకు సుమారు 850 వరకు దరఖాస్తులు పరిష్కారమైనట్లు తెలుస్తుంది. అధిక మొత్తంలో దరఖాస్తులు రావడం సిబ్బంది కొరత కారణంగా జాప్యం జరుగుతుంది. జిల్లాలో 47,462 దరఖాస్తులు రాగా 47,290 దరఖాస్తులను ఆన్లైన్ చేశారు. 47 290 మందికి నోటీసులు ఇచ్చి 850 దరఖాస్తులను ఇప్పటివరకు పరిష్కరించారు. దరఖాస్తుల పరిష్కారం నత్త నడకన సాగుతుంది. ఎన్నో సమస్యలు ఉత్పన్నం కావడంతో పరిష్కారము ఇబ్బందిగా తయారైంది. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలి. వీఆర్వోలు లేకపోవడంతో పరిశీలనలో జాప్యం జరుగుతుంది. భూములకు సంబంధించి పలు రకాల సమస్యలు ఉన్నాయి. వాటిని పరిష్కరించిన తర్వాతే భూభారతి పోర్టల్ లో నమోదు చేయాల్సి ఉంటుంది. సాదా బైనమాల దరఖాస్తులను కూడా అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఎక్కడ సమస్య ఏర్పడకుండా సాదా బైనమాల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆగస్టు 15 నాటికి పరిశీలన ప్రక్రియ పూర్తవుతుందని నమ్మకం లేదు. మరి కొంత సమయం తీసుకోక తప్పదు.



## ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని 20 శాతానికి తీసుకురావాలి

### (మొదటి పేజీ తరువాయి..)

తహశీల్దార్లు,ఏపిఎంలతో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. నియోజక వర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి తక్కువ శాతం ఉన్న మండలాలు ఈ నెల 13 నాటికి కనీసం 20 శాతం పురోగతి తీసుకురావాలని చెప్పారు. పురోగతి తక్కువగా ఉండడానికి గల కారణాలను విశ్లేషించగా ఇసుక సమస్య ఉందని,ఎం పి డి వోలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఇసుక ,మెటల్, రా మెటీరియల్ సమస్యలు రాకుండా తహసిల్దార్లు పరిష్కరించాలని చెప్పారు. "మన ఇసుక మన వాహనం" ద్వారా ఇసుకను ఇచ్చే విధంగా చూడాలని, ఏ రీచ్ నుండి ఎంత ఇసుకని ఇస్తున్నారో మ్యాపింగ్ చేయాలని, ఈ విషయంలో ఆర్డీవో ఏ మండలం నుండి ఎక్కడ ఇసుక ఇవ్వాలో నిర్ణయించాలని చెప్పారు. ఇండ్లు మంజూరై నిర్మాణం చేసుకోలేని అతి బీదవారిని గుర్తించి స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల ఋణం ఇచ్చేందుకు గుర్తించిన లబ్ధిదారుల జాబితాను ఈ నెల 8లోగా బ్యాంకులకు పంపించే బాధ్యత ఏపీఎంలపై ఉందని అన్నారు. ఎవరైనా స్వయం సహాయక మహిళా సంఘాలలో సభ్యత్వం లేని వారు ఉంటే వారిని వెంటనే సభ్యులుగా నమోదు చేసుకుని వారికి లోన్ వచ్చేలాగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల బాధ్యత అందరిదని, ఈ విషయంలో తహసిల్దారులు, ఎంపీడీవోలు చొరవ తీసుకోవాలని, ముఖ్యంగా లక్ష రూపాయల రుణం ఇప్పించే విషయంలో కచ్చితంగా పురోగతి తీసుకువచ్చేలా ఏపిఎంలు పనిచేయాలన్నారు.వన మహోత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని, భూభారతి దరఖాస్తులను కలెక్టర్ సమీక్షించారు. గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, జడ్పీ సీఈఓ శ్రీనివాసరావు, నల్గొండ ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి ఈ సమావేశానికి హాజరయ్యారు.

## జీవితాన్నే అంకితం చేసిన గొప్ప వ్యక్తినే ప్రొఫెసర్ జయశంకర్

### కలెక్టర్ ఎం. హనుమంతరావు

భువనగిరి, ఆగస్టు 6 ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ 91 వ జయంతి పురస్కరించకుని ఆయన చిత్ర పటానికి జిల్లా కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి, స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ జీవితమంతా తెలంగాణ ఉద్యమానికి, స్వరాష్ట్ర ఏర్పాటుకు అంకితం చేసిన గొప్ప వ్యక్తి ఆచార్య జయశంకర్ అని , వారి సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ అన్నారు. తెలంగాణ ఆశ, శ్వాసగా జీవించి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మలి దశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శనం గా నిలిచారన్నారు.ఆచార్య జయశంకర్ మన మధ్య లేనప్పటికీ.. అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వెల్లడించారు. ఆచార్యుని ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, ఏవోజగన్మోహన్ ప్రసాద్ ,బీసీ సంక్షేమ అధికారి సాహితి , యస్. సి కార్పొరేషన్ ఈ డి శ్యామ్ సుందర్, బీసీ సంఘం నాయకులు,కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాలిక విద్యను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ ఎమ్. రాధారెడ్డి

**కట్టంగూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త.** .కట్టంగూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాల యాన్ని బుధవారం రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ ఎమ్.రాధారెడ్డి సందర్శిం చారు. కస్తూర్బా గాంధీ విద్యాలయంలో నాణ్యమైన విద్యతోపాటు మంచి పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని, బాలికలకు అందుతున్న విద్యా సౌకర్యాలు వారి సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాను సారం క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా కట్టంగూర్ కేజీబీవీని సందర్శించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా బాలికలతో ప్రత్యేకంగా మాట్లాడారు. వారికి అందుతున్న విద్యా సౌకర్యాల గురించి ,వారి విద్యాస్థాయిని పరిశీలించారు. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో అందుతున్న గుణాత్మక విద్య పట్ల ఆమె సంతృప్తి వ్యక్తపరిచారు. విద్యాలయంలో నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులు పరిశీలిం చారు. వంటగదిని, తరగతి గదులను పరిశీలించారు. ఈ రాత్రికి బాలిక విద్యాలయంలోని రాత్రి బసను చేయనున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేజీబివిలలో ఆర్థికంగా వెనుకబడిన అణగారిన వర్గాల బాలికలకు ఉచిత విద్య ,వసతి, పుస్తకాలు, యూనిఫామ్, మంచి భోజనం



వంటి సౌకర్యాలు కల్పిస్తూ వారిని సమాజంలో స్వావలంబన కలిగిన ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. సమాజంలో మహిళా సాధికారతను బలోపేతం చేయడం లక్ష్యంగా బాలిక విద్యాలయాలు పనిచేస్తున్నాయని తెలిపారు. బాలికలకు చదువు ప్రాథమిక హక్కని ఈ దిశలోనే సమగ్ర శిక్ష అభియాన్ కృషి చేస్తుందని తెలిపారు. వారి వెంట జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి, నల్లగొండ జిల్లా బాలిక విద్య అభివృద్ధి అధికారిణి కత్తుల అరుంధతి, మండల విద్యాధికారి అంబటి అంజయ్య, కేజీబీవీ ప్రత్యేక అధికారి నీలాంబరి, సిఆర్పిలు, పాఠశాల ఉపాధ్యాయు నీలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

*దేవరకొండ, ఆగస్టు 06, ప్రభాతవార్త :*



మండలంలోని తాటికోల్ వాగు నుండి అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ ను బుధవారం పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు సిఐ పి. వెంకట్ రెడ్డి తెలిపారు. తాటికోల్ గ్రామానికి చెందిన యజమాని జులూరు అనిల్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు. ఎవరైనా అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కల్లుగీత కార్మిక సంఘం సమావేశం



**హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 6:** తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం అనుమల మండల కమిటీ సమా వేశం మండల అధ్యక్షుడు కాట్నం యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో హాలియా పట్టణ కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వేములకొండ పుల్లయ్య ముఖ్య అతిథిగా హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర ఆగస్టు 2వ తారీకు నుండి 18 తారీకు వరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల్లో భాగంగా కల్లుగీత వృత్తిలో అమరులైన వారిని యాది చేసుకుంటూ వారి ఫోటోలకి పూలమాలలు వేసి నివాళు లర్పించా లని అన్నారు. అలాగే సంఘం సభ్యత్వాలు రెన్యువల్ చేయించా లని, వృత్తిలో భాగంగా చనిపోయిన వారి కుటుంబాలకు పెండింగ్ ఎక్స్గ్రేషియాలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సభ్యత్వం కలిగి ఉండి అర్హులైన ప్రతి కల్లుగీత కార్మికునికి సేఫ్టీ మోకులు ఇవ్వాలని, ప్రతి సొసైటీకి 560 జీవో ప్రకారం ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి ఇచ్చి వాటిలో తాటి, ఈత, ఖర్జూర మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలను ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వమే చేపట్టాలని కోరారు. అలాగే సభ్యత్వం కలిగి ఉన్న ప్రతి కల్లుగీత కార్మికునికి మోటార్ బైకులు ఇవ్వాలని ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు బొడ్డు లక్ష్మీ, మండల ప్రధాన కార్యదర్శి నర్సింగ్ సైదులు గౌడ్, ఉపాధ్యక్షులు కాసాని సత్తయ్య గౌడ్, వడ్డగోని వెంకన్న గౌడ్, వడ్డగోని యాదయ్య గౌడ్ తదితర కల్లుగీత కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**కట్టంగూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త.** తెలంగాణ రాష్ట్ర అవతరణకు సర్వం ధారపోసిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిరిగిరి కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు..ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రియదర్శిని, జూనియర్ అసిస్టెంట్ ఎస్.భాగ్యలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది ఎస్.ఊర్మిళ, సంతోష, రవి, రఘు, అరవింద్, వీఆర్ఎలు రాజు, మల్లిఖార్జున్, సైదమ్మ, లతీఫ్ తదితరులు ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు వరం

## శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**చిట్యాల రూరల్, ఆగస్టు 06, ప్రభాతవార్త :** ప్రభుత్వం మంజూరు చేస్తున్న సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు ఆపదలో వరంలా మారిందని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.చిట్యాల మండలం లోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పంతంగి రామచంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఈ ఆసుపత్రిలో చికిత్స పొంది సంబంధిత పత్రాలతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ప్రభుత్వం నుండి మంజూరైన రూ.17,500 విలువైన చెక్కును బుధవారం ఆగ్రామంలోని తన నివాసంలో చైర్మన్ లబ్ధిదారుడికి అందజేశారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు,



మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్ధన్, జనపాల శ్రీను, మర్రి రమేష్, కురుపటి లింగయ్య పాకాల దినేష్, ఉయ్యాల నరేష్ తదితరులు పాల్గొన్నారు .

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

*డిండి, ఆగస్టు 6, ప్రభాతవార్త,*

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని డిండి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ బాలకృష్ణ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బుధవారం పాఠశాలలో విద్యార్థులకు బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై బాలకృష్ణ మాట్లాడుతూ మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగు తున్నాయని తెలిపారు. పెరుగు తున్న సాంకేతికను ఆసరాగా చేసుకుని అక్రమార్కులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, విద్యార్థులు అవగాహన పెంచు కుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ప్రిన్సిపల్ శిరీష, పోలీస్ సిబ్బంది, పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE : RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR**
**O.S. NO. 476 OF: 2020**

Between:
**Sri. Tarre Sri Ramulu & others ...Plaintiffs**
And
**Sri. Tarre Maraiah & others ...Defendants**

To,
**D4. Narala Yadamma** W/o. N. Danaiah, D/o. Late Tarre Shivaiah, Aged about: 62 years, Occ: Agriculture, R/o. H.No.1-200, Peddagudem Village, Bhoodhan Pochampally Mandal, Yadadri Bhuvanagiri District.
**D5. Gandu Bixapathi,** S/o. Late Gandu Ramulu, Aged about: 50 years, Occ: Agriculture, D6. Gandu Ramulu, S/o. Late Gandu Ramulu, Aged about: 48 years, Occ: Agriculture,
**D7. Dasari Sugunamma** W/o. Jangaiah, Aged about: Major, Occ: House Wife. (Def No. 5 to 7 all are R/o. H.No. 2-211/14, Venkiryal (V), Bibi Nagar Mandal, Yadadri Bhuvanagiri District)

Please take notice that the above said suit O.S. NO. 476 OF: 2020 has been filed for partition & separate possession in respect of the suit schedule property against you and others before the Hon'ble Addl Junior Civil Judge, R.R. District at Hayathnagar and same is posted for your appearance on Dated: **29-08-2025.** As per the directions of Hon'ble court Iam issuing this notice to you and you are arrayed as defendants no. 4 to 7 in the above suit. If you people have any objections in this regard please appear before the Hon'ble Addl Junior Civil Judge, Ranga Reddy District, at Hayathnagar court by **10.30 A.M.** on **29-08-2025** by person or through your counsel failing which the matter shall be decided in your absence basing on the merits of the case.
**SCHEDULE OF PROPERTY:** All the undivided agricultural lands admeasuring Ac.4-03 gts. in Sy. No. 197 Situated at Bacharam Village, Abdullapur mettu Mandal, Ranga Reddy District and bounded by: **North:** Agricultural Land of Pandu Yadav, **South:** Agricultural land of Alilagoni Jangaiah & Mora Laxmaiah, **East:** Outer Ring Road, **West:** Agri land of Maskuri Balraj & others.

**Y. SRINATH RAO**
**B. RADHA KRISHNA**
**Advocates**
OFF: FLAT NO. 403, Lahari Susheela Apartment, Beerappagadda Road, Uppal X Roads, Uppal, M-M. District, TS-39.
**Ph: 9347474715**


# కస్తూరిబా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

*నిడమనూరు ప్రభాతవార్త ఆగస్టు 6*



నిడమనూరు మండలంలోని కస్తూరిబా పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. వారు వంటగదిని స్టోర్ రూమ్ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పాఠశాల సివిల్ వర్క్స్ త్వరగా మొదలుపెట్టాలని ఆదేశించారు. ఖన్ అకాడమీ క్లాసులను పరిశీలించారు( సైన్స్ అండ్ మ్యాథ్స్ ) ఆన్లైన్ క్లాస్ నిర్వహించాలని విద్యార్థులకు నైపుణ్యత కలిగిన విద్యను అందించాలని షాప్ మీటింగ్ ఏర్పాటు చేసి చెప్పారు. విద్యతోపాటు సహ పాఠ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రుచికరమైన భోజనం అందించాలని మెనూ తప్పకుండా పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ ఓ పద్మారాణి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్ జీవితం స్ఫూర్తిదాయకం

*హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 6:*

ఆచార్య జయశంకర్ జీవితం నేటి యువతకుస్ఫూర్తిదాయకమని పి ఆర్ టి యు ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మంద సైదులు రావు గౌతమ్ అన్నారు. బుధవారం ఆచార్య జయశంకర్ 91వ జయంతి కార్యక్రమాన్ని అనుముల మండలం లోని నాయుడుపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాంతం అలుపెరుగని కృషి చేసిన గొప్ప పోరాట యోధుడు జయశంకర్ సార్ అని ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కట్టెబోయిన చిన్న గురవయ్య యాదవ్ , రమావత్ చందర్, మేగావత్ హాథీరామ్, పోలేపల్లి నాగులు, మేగావత్ రాకేష్, ముఖేష్, సైదులు, దుండిగల్ల దీక్షిత్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం పోరుబాట



*మునగాల ఆగస్టు 6 ప్రభాతవార్త*

రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజా సమస్యల పరిష్కరించాలని ఆగస్టు సెప్టెంబర్ మాసాలలో గ్రామ గ్రామాన సిపిఎం పార్టీ సర్వేలు నిర్వహించి వాటి పరిష్కారానికి సిపిఎం పోరుబాట నిర్వహిస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు.బుధవారం స్థానిక సీపీఎం పార్టీ సుందరయ్య భవనంలో చందా చంద్రయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42!! రిజర్వేషన్ల అమలు చేస్తాననిది దీని గురించి కేంద్రనికి పంపిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏమీ తేల్చకుండా బీసీ రిజర్వేషన్లు వ్యతిరేకిస్తున్నారని అన్నారు.బీసీ రిజర్వేషన్లు అమలు చేయకుండా ముస్లింలను చూయించి బీసీ రిజర్వేషన్లను అమలు చేయటం లేదని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు పార్లమెంట్లో చట్టం చేయాలని కోరారు.వెనుకబడిన తరగతులకు సామాజిక న్యాయం అమలు జరిగేటట్లు అమలు చేయాలని బీసీలకు 42!! రిజర్వేషన్లు అమలు చేయాలని దీనికి సంపూర్ణ మద్దతు సిపిఎం పార్టీ తెలుపుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, జిల్లా కమిటీ సభ్యులు సెక్స్ సైదా, బచ్చలకూర స్వరాజ్యం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు దేశ రెడ్డి స్టాలిన్ రెడ్డి, వి వెంకన్న, కృష్ణారెడ్డి గోపయ్య నాగయ్య వెంకటాద్రి నరసయ్య వెంకట కోటమ్మ జ్యోతి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతోనే పోలీస్ వ్యవస్థ పటిష్టంగా పనిచేస్తుంది




*అనంతగిరి ఆగస్టు 06 ప్రభాత వార్త:*

మండల పరిధిలోని బొజ్జగూడెం తండా గ్రామంలో స్థానిక ఎస్సై నవీన్ కుమార్ ఆద్వర్యంలో పోలీస్ ప్రజా భరోసా అవగాహన కార్యక్రమాన్ని బుదవారం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి పాల్గొని మాట్లాడారు మారుమూల ప్రాంతాల ప్రజలకు పోలీసు శాఖను చేరువ చేసేందుకు జిల్లా ఎస్పీ నరసింహ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారనీ అన్నారు.ప్రజల సహకారం లేకుండా పోలీస్ వ్యవస్థ పటిష్టంగా పని చేయడం సాధ్యపడదన్నారు.మీరు చట్టాన్ని గౌరవిస్తూ అన్యాయాన్ని సహించకుండా వస్తే,మేము మీకు భరోసాగా ముందుకు ఉంటామన్నారు.ఈ ప్రమాదకర కాలంలో యువత మాదకద్రవ్యాలకు,ఆన్లైన్ బెట్టింగులకు బానిస కాకుండా,చదువు పై,ఉద్యోగాల పై దృష్టి పెట్టాలని తెలిపారు.మన గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరికి బాధ్యత ఉంది.మీరు పోలీసులకు సమాచారాన్ని అందిస్తే,మేము తక్షణమే చర్యలు తీసుకుంటాం అన్నారు.వనితల పై జరిగే వేధింపులు,గృహ హింస,బాలల పై అప్రాప్యత



చర్యలు ఇవన్నీ ఖచ్చితంగా శిక్షార్హమైనవే అన్నారు.ఇలాంటి విషయాలను ఎవరైనా షేర్ చేస్తే,వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలపారు.ప్రజల సమస్యలు నేరుగా వింటూ వాటికి పరిష్కారం చూపడమే ఈ ప్రజా భరోసా కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అన్నారు.నేరాలు జరగకముందే ప్రజలను జమచేసి,సమస్యలను విని చర్యలు తీసుకోవడమే మా లక్ష ్యం అన్నారు.పోలీసులు అంటే భయపడాల్సిన వారు కాదు నమ్మాల్సినవారు అన్నారు.ఎటువంటి సమస్య వచ్చినా,నేరుగా పోలీసులను ఆశ్రయించండి.మా ద్వారాలు ప్రజల కోసం తెరిచి ఉంటాయనీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై జాని,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల అరెస్టు



*నడిగూడెం, ఆగస్టు 6, ప్రభాతవార్త:*

మధ్యాహ్న భోజన కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ఖండించారు. బుధవారం సమస్యల పరిష్కారానికి హైదరాబాదులో జరిగే మహా ధర్నాకు వెళ్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. కార్మికులకు నెలకు 15 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని డ్రెస్ కోడ్ అమలు చేయాలని ప్రభుత్వం గ్యాస్ సర్ఫరా చేయాలని అంగన్వాడి టీచర్లకు ఇచ్చే విధంగా కోడిగుడ్లను ప్రభుత్వం సరఫరా చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వము నిరక్ష ్యం చేస్తుందన్నారు. అక్రమ అరెస్టులతో ఆందోళనలు ఆపలేరని సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాముల ఉమా, షేక్ రహీం, ఉనిసా, పద్మావతి, సరస్వతి, ధనలక్షి ్మ పాల్గొన్నారు.

## ఇంటింటికి బిజెపి



*నడిగూడెం, ఆగస్టు 6, ప్రభాతవార్త:*

మండలంలోని 29 బూతులకు గాను, 22 బూతులలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. 12 గ్రామాలలో బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు తో కలిసి డోర్ స్టిక్కర్స్ కరపత్రాలు పంపిణీ చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నడిగూడెం మండల ఎంపిటిసి ఎన్నికల ఇంచార్జ్ ఓరుగంటి పురుషోత్తం జడ్పిటిసి ఎన్నికల ఇంచార్జ్ మూల బిక్షం రెడ్డి మండల బిజెపి అధ్యక్షులు బండారు వీరబాబు యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి, మహిళా సాధికారిత, రైతుల సంక్షేమం కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి పనులను వారికి ప్రజలలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కేశగాణి పాపయ్య, మండల ఉపాధ్యక్షులు మామిడి రామకృష్ణ,బండారు శోభ రాణి, నూకపుంగు గురవయ్య, మండల యూత్ అధ్యక్షులు చిన్న కేసి గోపాలకృష్ణ, మండల యూత్ ఉపాధ్యక్షులు గుండోజ్ ఉపేందర్ ,మండల కోశాధికారి రాజుల వినోద్, మండల కార్యదర్శి బిక్షపతి, సీనియర్ నాయకులు రో0డ్ల శ్రీనివాసరెడ్డి, బూత్ అధ్యక్షులు రామకృష్ణ, శ్రీధర్ , గోపిరెడ్డి, మహేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు




*మునగాల ఆగస్టు 06 ప్రభాతవార్త*

మండల పరిధిలోని కలకోవ గ్రామంలో రెండవ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్స వాల లో భాగంగా పుట్టిన ప్రతి చిన్నారికి తల్లిపాలు అందించాలని ఏఎన్ఎం నాగమణి అన్నారు. బుధవారం జరిగిన తల్లిపాల వారోత్స వాల లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తల్లిపాలలో ఉన్న పోషకాలు శిశువులను ఆరోగ్యంగా దృఢంగా పెంచుతాయని తెలిపారు. పుట్టిన గంట లోపల ప్రారంభించి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తెలిపారు.రెండు సంవత్స రాల వయసు వరకు క్రమం తప్పకుండా తల్లిపాలను అందించడం అత్యవసరమని వివరించారు. తల్లిపాల వల్ల చిన్నారులు ఆరోగ్య సమస్యల దూరంగా ఉంటారని శారీరకంగా మానసి కంగా బలంగా ఎదుగుతారని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు బాలింతలు చిన్నారులకు పాలు గుడ్లు పౌష్టికాహారం అందిస్తామని సద్వినియోగం చేసుకోవాలని మహిళలకుసూచించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, బుర్రి శైలజ, ఆయా,ఆశావర్కర్లు దొంతగాని నాగమణి,కందుకూరి. మరియమ్మ, చిన్నారులు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## కోదాడ




## జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

*నడిగూడెం, ఆగస్టు 6, ప్రభాతవార్త:*



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో బుధవారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రిన్సిపాల్ విజయ్ నాయక్, లెక్చరర్లు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ చురుకైన పాత్ర పోషించారన్నారు. తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. నాన్ ముల్కీ ఉద్యమంలో సాంబార్ ఇడ్లీ గో బ్యాక్ ఉద్యమంలో ప్రధాన భూమిక వహించారు అన్నారు. పలు పుస్తకాలను కూడా రాశారని పేర్కొన్నారు. ఆయన పేరు మీద జిల్లాను కూడా ఏర్పాటు చేశారన్నారు. జయశంకర్ ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ జాన్ పాషా, కర్నాటి శ్రీధర్ లెక్చరర్లు పాల్గొన్నారు.

## మట్టి నమూనాల సేకరణ



*నడిగూడెం, ఆగస్టు 6, ప్రభాతవార్త*

:మండలంలో ని రత్నవరం గ్రామంలో కంపాస్ నగర్ శాస్త్రవేత్తలు వరి పైర్లను బుధవారం పరిశీలించారు. అమ్మ నీకు చెందిన గుండు సుభద్ర పొలంలో నారు మడి మీద కలుపు మందు చల్లారని ఫిర్యాదు రావడంతో శాస్త్రవేత్తలు డాక్టర్ చంద్రశేఖర్ డాక్టర్ సంధ్యారాణి పరిశీలించారు. వ్యవసాయ భూమిలోని నారు, మట్టి నమూనాలను సేకరించి తీసుకెళ్లారు. మట్టి నమూనాలను పరిశీలించిన అనంతరం ఫలితాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ద్వారా పంపనట్లు తెలిపారు. ఫిర్యాదు రావడంతో శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి దేవప్రసాద్, విస్తరణ అధికారి ఉప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల నిరసన

*నడిగూడెం, ఆగస్టు 6, ప్రభాతవార్త:*



గత ఆరునెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్న తమకు రాష్ట్ర విద్యాశాఖ తక్షణమే పెండింగ్ వేతనాలు విడుదల చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఆదర్శ పాఠశాల కాంట్రాక్టు ఉద్యోగు లు తమ విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. స్థానిక ఆదర్శ పాఠశాల లో ఔట్సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న పిఈటి నాగయ్య, కంప్యూటర్ ఆపరేటర్ సారిక, అటెండర్ సీతమ్మ, వాచ్మెన్ రవి తదితరులు తమకు గత ఆరు నెలలుగా వేతనాలు మంజూరు కాక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఇదే పరిస్థితి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆదర్శ పాఠశాల ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పట్ల కొనసాగుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మోడల్ స్కూల్లో ఔట్సోర్సింగ్ ప్రాతిపదికపై పనిచే స్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల పట్ల రాష్ట్ర విద్యాశాఖ అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ, రాష్ట్ర ఆదర్శ పాఠశాలల ఔట్సోర్సింగ్ సిబ్బంది పిలుపుమేరకు మంగళవారం నుండి తాము విధులను బహిష్కరించి జిల్లా కలెక్టర్ డీఈఓ లకు వినతి పత్రం అందించి తమ న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని కోరానున్నామని వారు తెలిపారు.

# తల్లిపాలతో రోగనిరోధక శక్తి పెరుగుతుంది

*బీబీనగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త:*

తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని, తల్లిపాలతో పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని పంచాయతీ కార్యదర్శి వై. వెంకటేష్ అన్నారు. మండల పరిధిలోని కొండమడుగు గ్రామంలోని నాలుగు అంగన్వాడి కేంద్రాలలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలు తాగడం వల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. అంగన్వాడి సూపర్వైజర్ అరుణ భాయి మాట్లాడుతూ మురుపాలతో బిడ్డకు సురక్షగా ఉంటుందని, ముర్రు పాలతో బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. తల్లిపాలు బిడ్డకు దేవుడిచ్చిన వరమని తెలిపారు. పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించాలన్నారు. మొదటి ఆరు నెలలు తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమన్నారు. ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారంతో పాటు బిడ్డకు 24 నెలల వరకు తల్లి పాలు కొనసాగించాలని తెలిపారు. అంగన్వాడి టీచర్లు తల్లులకు తల్లిపాల విశిష్టతను వివరించారు. అనంతరం



చిన్నారులకు అన్నప్రాసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం. డి. విజయశ్రీ, ఆశ లు పి. సరిత, పి. లావణ్య, కే. బాలమణి, ఏ. సునీత, అంగన్వాడి టీచర్లు ఏ. శోభారాణి, రహీమున్నీసా బేగం, ఉప్పల అమల, ఎం. అనూష, ఆయా పద్మ తల్లులు పాల్గొన్నారు.

# జీవితాన్నే అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్

*భువనగిరి, ఆగస్టు 6 ప్రభాతవార్త:*

తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ 91 వ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి జిల్లా కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి, స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ జీవితమంతా తెలంగాణ ఉద్యమానికి, స్వరాష్ట్ర ఏర్పాటుకు అంకితం చేసిన గొప్ప వ్యక్తి ఆచార్య జయశంకర్ అని , వారి సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ అన్నారు. తెలంగాణ ఆశ, శ్వాసగా జీవించి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మలి



దశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శనం గా నిలిచారన్నారు.ఆచార్య జయశంకర్ మన మధ్య లేనప్పటికీ.. అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వెల్లడించారు. ఆచార్యుని ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, ఏవోజగన్మోహన్ ప్రసాద్ ,బీసీ సంక్షేమ అధికారి సాహితి , యస్. సి కార్పొరేషన్ ఈ డి శ్యామ్ సుందర్, బీసీ సంఘం నాయకులు,కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పోరు బాటలో బీబీనగర్ నాయకులు

*బీబీనగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త:*



42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో బీబీనగర్ మండలానికి చెందిన నాయకులు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల విషయాన్ని రాజకీయ కోణంలో చూడద్దని అన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బిజెపి డబుల్ గేమ్ ఆడుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంతో రాష్ట్రాన్ని సాధించామని, అదే పద్ధతిలో బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడి సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోలి పింగల్ రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, పొట్టోల్ల శ్యామ్ గౌడ్, సురకంటి సత్తిరెడ్డి, గోలి నరేందర్ రెడ్డి, గడ్డం బాల్ రెడ్డి, గడ్డం బాలకృష్ణ గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్, దండెం ప్రభాకర్, పంజాల శ్రీనివాస్ గౌడ్, బొమ్మ గోని బస్వయ్య గౌడ్, ఎండి. మోయిన్, బద్దం వాసుదేవ రెడ్డి, మన్నే బాలరాజు, ఉప్పలంచి శ్రీకాంత్, భాస్కర్ రెడ్డి, కొలను నిఖిల్ రెడ్డి, సోమశివ, సంతు గౌడు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

*బీబీనగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త:*



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ప్రభుత్వ పాఠశాల సమస్యలను పరిష్కరించాలని ఈనెల 11, 12, 13 తేదీలలో జిల్లా కేంద్రంలో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయిలోయ వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు అన్నారు.మండలంలోని భట్టుగూడం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ స్వాగత సభ, సర్వే మండల కార్యదర్శి పవన్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రభుత్వ విద్య నిరక్ష ్యం గురవుతుందని, ప్రభుత్వ పాఠశాల ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అందక విద్యార్థులు చదువుకు దూరమైన పరిస్థితి నెలకొంది అని అన్నారు. విద్యార్థులకు రావాల్సిన రెండు జతల దుస్తులు ఇప్పటికీ పాఠశాలకు అందించలేదు కొన్ని పాఠశాలలో ఏకరూప దుస్తులు మాత్రమే ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభం జూన్ లోనే రెండు జతల దుస్తులు విద్యార్థులకు పంపిణీ చేసేవారని, కానీ ఇప్పటికీ ఏకరూపు దుస్తులే కొన్ని పాఠశాలలో ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం స్పందించి ఆగస్టు 15 వరకు దుస్తులు పంపిణీ చేయాలని, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని, విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించాలని అన్నారు. ఈనెల 11, 12, 13 తేదీలలో భువనగిరి జిల్లా కేంద్రంలో జిల్లా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు లోకదాసు పవన్, భగత్,ప్రవీణ్,చక్రి,మమత, శిరీష పూజ తదితరులు పాల్గొన్నారు.

# జాగృతి ఆవిర్భావ వార్షికోత్సవ శుభాకాంక్షలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 6*

తెలంగాణ జాగృతి 19వ వార్షికోత్సవం సందర్భంగా ఆ సంస్థ అధినేత కల్వకుంట్ల కవితకు శుభాకాంక్షలు తెలిపారు నకిరేకల్ నియోజకవర్గ జాగృతి ఇంచార్జ్ డా॥టీజీ లింగం గౌడ్.తెలంగాణ జాగృతి 19వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణ జాగృతి ప్రధాన కార్యాలయంలో జాగృతి అధినేత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జాగృతి జెండాను ఎగురవేశారు.అనంతరం



జయంశంకర్ సార్ జన్మదిన సందర్భంగా చిత్రపటానికి జాగృతి కార్యాలయంలో జయశంకర్ సార్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

# కమీషన్లు రావని స్కాలర్షిప్ బకాయిలు చెల్లించడం లేదు

*రామన్నపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త*

కమీషన్లు రావనే ఉద్దేశంతోనే విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలు చెల్లించడం లేదని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లె గొర్ల మోదీ రాందేవ్ యాదవ్ ఆరోపించారు. రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బుధవారం విద్యార్థులతో కలిసి మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ రాందేవ్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తే కమిషన్లు రావని, అదే కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లిస్తే 20 నుంచి 30 శాతం వరకు కమిషన్లు వస్తాయని అందుకే 30 లక్షలు నిరుపేద విద్యార్థులకు చెల్లించాల్సిన బిల్లును ఇప్పటివరకు చెల్లించడం లేదని విమర్శించారు. ఇప్పటివరకు విద్యార్థులకు రావలసిన ఎనిమిది వేల కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తేసేందుకు జరుగుతున్న ప్రయత్నంలను ఎట్టి పరిస్థితులను అంగీకరించబోమని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా కనీసం 20 రూపాయలు కూడా విద్యార్థులకు చెల్లించలేదని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ కళాశాల హాస్టల్లో సీట్లు లభించక విద్యార్థులు రైల్వే స్టేషన్ బస్టాండ్లలో స్నానాలు చేస్తూ రాత్రివేళ అక్కడే పడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కొత్తగా రాష్ట్రంలో 100 బీసీ కళాశాల హాస్టళ్లను మంజూరు చేయాలని, ప్రస్తుతం ఉన్న హాస్టల్ లో 20!! సీట్లు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఇచ్చిన యూత్ డిక్లరేషన్ అమలు చేయాలని, ప్రతి విద్యార్థికి ఐదు లక్షల భరోసా కార్డు ఇవ్వాలని సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే చెల్లించాలని లేనియెడల రాష్ట్రంలో పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల మహాలింగం, మోటె నవీన్, మాధం లింగస్వామి, మహిపాల్ రెడ్డి, రజాక్ ,ఉపేందర్ ,దీపక్, ప్రవీణ్ ,వైష్ణవి ,రమాదేవి ,విష్ణు, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు



# ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

చింతపల్లి,6ఆగస్టు,ప్రభాతవార్త: ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు అన్నారు.తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ధర్నాలకు పిలుపునిచ్చారు.బుధవారం ధర్నాకు వెళ్లకుండా చింతపల్లి మండలంలోని మధ్యాహ్న భోజన పథకం కార్మికులను ముందస్తు అరెస్టుచేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా నూనె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలముందు ఇచ్చిన హామీలను,నెలకు పదివేలు ఇస్తామన్నమాట నెరవేర్చాలని,గత 22 సంవత్సరాలనుండి పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆరోగ్యక రమైన ఆహారాన్ని అందిస్తున్నా నేటికీ కనీస



వేతనం ఇవ్వకుండా గౌరవ వేతనం అనే పేరుతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారని,ప్రభుత్వం వారిపై సవతితల్లి ప్రేమ చూపుతోందని అన్నారు.వంట బిల్లులు 4,5నెలలు పెండింగ్‌లో ఉన్నాయని, జీతాలు ప్రతి నెల రాక వారి కుటుంబాలు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారన్నారు.ప్రతి నెల 5వ తేదీవరకు జీతాలు ఇవ్వాలని,కనీస వేతనం 26వేలు,గ్యాస్ సిలిండర్,వంట పాత్రలు మంజూరు చేయాలని,నెలనెలా కోడిగుడ్డు ప్రభుత్వమే సప్లై చేయాలని,పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పిస్తూ నియమిత పత్రాలతోపాటు ఉద్యోగ భద్రత,గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.టీచర్ల బెదిరింపులు మానుకోవాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించని ఎడల ఈ నెల 25న కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అరెస్టు అయినవారిలో ఏఐటియుసి మండల సహాయ కార్యదర్శి జావీద్, మండల అధ్యక్ష కార్యదర్శులు మామిడి సాలమ్మ,ఎర్రమల్ల వెంకటమ్మ,బాజపల్లి వెంకటయ్య,మనెమ్మ,జుబేదా,సలేహా,గౌసియా,కౌసల్య,తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి



చండూరు,6ఆగస్టు,ప్రభాతవార్త: చండూరు మండల కేంద్రంలో సిద్ధాంతకర్త ,తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిదాత కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో చండూరు చౌరస్తాలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ ఆవశ్యకతను ఊరూరా చాటిచెప్పిన మహనుభావుడు తన జీవిత పర్యంతం తెలంగాణ సాధనకోసం పరితపించిన తెలంగాణ సిద్ధాంతకర్త అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తోకల వెంకన్న,పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్,అధికార ప్రతినిధి సతీష్‌గౌడ్,మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగోని వెంకన్న,ఉపాధ్యక్షుడు కురుపాటి సుదర్శన్,పున్న సైదులు,చొప్పరి దశరథ,ఇరిగి రామకృష్ణ,మాజీ ఎంపిటిసి గొరిగ సత్తయ్య,భూతరాజు గిరి,వీరమల్ల స్వామి, మాజీ సర్పంచ్ వెంకన్న,నవీన్ చారి,నకిరేకంటి లింగస్వామి,మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహీంద్ర ట్రాక్టర్ డెలివరీ

కొండమల్లేపల్లి,6ఆగస్టు,ప్రభాతవార్త: దేవరకొండ మండలం కొర్రతండాకు గ్రామానికి చెందిన కొర్ర రాజేష్ అనే యువ రైతు కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని మహీంద్ర ట్రాక్టర్ షోరూంలో బుధవారం తన వ్యవసాయపనుల నిమిత్తం ట్రాక్టర్‌ను కొనుగోలు చేశారు.ఈ సందర్భంగా ట్రాక్టర్‌ను దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ చేతులమీదుగా అందుకున్నాడు. రవీంద్రకుమార్ యువరైతు రాజేష్‌కు శుభాకాంక్షలు తెలిపి,నూతన ట్రాక్టర్ తాళాలు అందించారు. కార్యక్రమంలో వారివెంట రైబాసా మాజీ మండల అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి,రమావత్ తులసిరామ్,కిమా నాయక్,వర్త బాలు,వెంకటయ్య, పెద్దిశెట్టి సత్యం, మహేష్,షోరూం మేనేజర్ మువ్వ సురేష్,నంద్యాల వెంకటేశ్వర్లు,శ్రవణ్‌కుమార్, రమేష్,రాములు,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ సార్ జయంతి ఉత్సవాలు



మర్రిగూడ,6ఆగస్టు,ప్రభాతవార్త: మర్రిగూడ మండల పరిషత్ కార్యాలయంలో,వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు,ఎంపిడివో మున్నయ్య, సూపరిండెంట్ యాకూబ్,సీనియర్ అసిస్టెంట్ పార్వతి ,జూనియర్ అసిస్టెంట్ శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు.

## కూసుకుంట్లకు వెంకటేశ్వరస్వామి ప్రతిమ అందజేత



మర్రిగూడ,6ఆగస్టు,ప్రభాతవార్త: మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని శివన్నగూడ మాజీ సర్పంచ్,బిఆర్ఎస్‌పార్టీ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ బుధవారం కలిసి శ్రీ తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రతిమ,ప్రసాదం అందించారు.ఆయన వెంట నామాపురం మాజీ ఎంపిటిసి ఊరిపక్క నగేష్,విద్యార్థి సంఘం నాయకులు సుంకరి మల్లేష్‌గౌడ్,రావుల గిరి గౌడ్,ఇందుర్తి గ్రామశాఖ అధ్యక్షుడు అయితగోని అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

## డాన్‌బోస్కో కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన



చండూరు,6ఆగస్టు,ప్రభాతవార్త: చండూరు మున్సిపల్‌లో గల డాన్‌బోస్కో జూనియర్ కాలేజ్‌లో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు.కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ నర్సింగ్ వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొని వివిధ రకాల సైబర్ నేరాలు,వాటి నివారణ చర్యలు,చట్టపరమైన చర్యలు విద్యార్థులకు వివరించారు.వారు అడిగిన అనేక సందేహాలపై స్పష్టత ఇచ్చారు.ఆన్‌లైన్ భద్రత పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. అదేవిధంగా డాన్‌బోస్కో కళాశాల గొప్పతనాన్ని ప్రస్తావించారు.ఈ కాలేజ గత 40సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలో విద్యార్థులకు విద్యను అందిస్తుందని,ఈ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ప్రభుత్వ,ప్రైవేట్ రంగాల్లో ,వివిధ హోదాల్లో పని చేస్తున్నారన్నారని తెలిపారు.కళాశాల్ను చక్కటి ఆహ్లాదకర వాతావరణంలో ఉందని, విద్యార్థులు క్రమశిక్షణతో తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని అన్నారు.విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,కళాశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ దందాపై ఉక్కుపాదం



మర్రిగూడ,6ఆగస్టు,ప్రభాతవార్త: ప్రజాపంపిణీ బియ్యం అక్రమ రవాణా కేసుల్లో పట్టుబడినవారిపై పిడి యాక్టు ప్రకారం కేసులు చేస్తామని పౌరసరఫరాలశాఖ ఎన్ఫోర్స్‌మెంట్ డిటి మాచన రఘునందన్ తీవ్రంగా హెచ్చరించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రేషన్ దందా రుచిమరిగిన వారు ఎవరైనాసరే వారిపై చర్యలు తీసుకుంటామని,వెనుకాడేదిలేదని స్పష్టం చేశారు.రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తూ ఓ వ్యక్తి మల్లేపల్లిలో పట్టుబడ్డ దరిమిలా ప్రతి చౌకదుకాణాన్ని ,రైస్ మిల్లులను క్షుణ్ణంగా తనిఖీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.రేషన్ బియ్యం దందా చేసేవారిపై పిడి యాక్ట్ కింద కేసు నమోదు చేయడానికి కూడా వెనుకాడబోమని మాచన రఘునందన్ స్పష్టం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తికి గాయాలు

చౌటుప్పల్, ఆగస్టు 6 ప్రభాతవార్త: దండుమల్కాపురం గ్రామ సమీపంలో హైద్రాబాద్-విజయవాడ ప్రధాన జాతీయ రహదారిపై గుర్తు తెలియని వ్యక్తికి బస్సు ఢీకున్న సంఘటనలో మతి స్థిమితం లేని వ్యక్తి తీవ్ర గాయాలకు గురైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. మొబైల్ పెట్రోలింగ్ హెడ్ కానిస్టేబుల్ వి.శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మతి స్థిమితం లేని వ్యక్తి రోడ్డు దాటుతుండగా హైద్రాబాద్ వైపు వెళ్తున్న బస్సు అతడిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురి కాగా గుర్తించిన పెట్రోలింగ్ పోలీసు సిబ్బంది చికిత్స నిమిత్తం 108 వాహనంలో చౌటుప్పల్ ఆస్పత్రికి తరలించారు. కేసు ధర్యాప్తు జరుపుతున్నామని ఇన్స్‌పెక్టర్ మన్మధకుమార్ తెలిపారు.

## చిన్నారులకు తల్లిపాలు ఆరోగ్యకరం..



చండూరు,6ఆగస్టు,ప్రభాతవార్త: చండూరు మున్సిపల్‌లోగల 1,2,6 అంగన్వాడీ కేంద్రాలలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ యాదమ్మ మాట్లాడుతూ చిన్నారులకు తల్లిపాలు ఎంతో ఆరోగ్యకరమని,తల్లి పాలలో ఎన్నో పోషక విలువలు ఉండి,అవి బిడ్డకు అందుతాయని,తద్వారా చిన్నారులకు అనారోగ్య సమస్యలు తలెత్తవని తెలిపారు.పుట్టిన ప్రతి బిడ్డకు గంట తరువాతనుంచి ఆరు నెలల వరకు క్రమం తప్పకుండా తల్లిపాలు క్రమం తప్పకుండా ఇవ్వాలని అన్నారు.2సంవత్సరాల వయసువరకు చిన్నారులకు తల్లిపాలు పట్టించడం అత్యవసరమన్నారు.అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు బాలింతలకు,గర్భిణీలకు అందించే ఉచిత పాలు,గుడ్లు,పౌష్టికాహారం సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సౌజన్య,సుకన్య,అంగన్వాడీ టీచర్స్ సునీత,కేదారి జగదీశ్వరి, ఆయాలు మునిసాబేగం,సరస్వతి,సంధ్య,చిన్నారుల తల్లులు, పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

చింతపల్లి,6ఆగస్టు,ప్రభాతవార్త: ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మార్వో రమాకాంత్ శర్మ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ పాత్ర ఎంతో ఉందన్నారు.ఆయన చేసిన త్యాగాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి యేటా ఆగస్టు 6న జయంతి వేడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు

జయంతి వేడుకల్లో పాల్గొన్న
మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్...!!



**ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 6** తెలంగాణ సిద్ధాంతకర్త మనస్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా నకిరేకల్ మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్,అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ జాతి పిత తెలంగాణతల్లి తలపుల్లో జయశంకర్ తెలంగాణ కలలే ఆయన ఊపిరి,తన ఊరి మట్టిలోనే ఉన్నది జీవగీతం,ఊహలలో ఊగిపోయే స్వప్నాలలోకంలో కాదు,ఉపేక్షితుని హక్కు కోసం పోరాడినపోరాటయోధుడు,తల్లి భూమిబతుకుదెరువుకోసంతన శాస్త్ర జ్ఞానాన్ని ఆయుధం చేసినయోధుడు,విద్యార్థిగుల్లో స్ఫూర్తిగా,ఉద్యమ పంథాలో జ్యోతి కాంతిగా వెలిగిన దీపుడు.తెలంగాణ జనాల మాటలో శబ్దమైన స్వరం,తెలంగాణ ప్రాణాల గుండెలో అగ్నిపుల్లలా మండిన స్పృహ,తనే తెలంగాణ సిద్ధాంత కజ్జన జాతికి దారి చూపిన జ్ఞాన దీప్తి.జీవించడమేఉద్యమమయ్యేలాజీవితం గడిపిన సత్యవాది,ఆయన కలలు నిజమయ్యాయే కానీ,ఆ కలల తెలంగాణను చూడకుండానే వెళ్ళిపోయిన తపస్వి,జయశంకర్ సార్ కు జన్మదిన వందనాలు,తెలంగాణలో ప్రతి గుండెధ్వనిలో నిలిచే నీ తాలూకు జ్ఞాపకాలకి నమస్సులు,నీ ఆశయమే మా దీక్ష నీ ఆత్మ సాక్షిగా మేము నిలబడతాం తెలంగాణ బతుకు కోసం, అని అన్నారు. మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్, ముత్యాలమ్మ గుడి చైర్మన్ వన్నాల రాఘవరెడ్డి, కౌన్సిలర్ యాసారపు లక్ష్మీ వెంకన్న, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది, వివిధ కుల సంఘాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్ఫూర్తి ప్రదాత జయశంకర్

డా. బెల్లి. యాదయ్య ప్రధానాచార్యులు

**నకిరేకల్ .ప్రభాతవార్త .ఆగస్టు06** బుధవారం రోజు డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం నిర్వహించిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి ఉత్స వానికి అధ్యక్ష వహించి మాట్లాడిన డాక్టర్ .బెల్లి యాద ప్రత్యేక రాష్ట్రంతోనే తెలంగాణ ప్రజల కష్టాలు కడగండ్లు తీరగలవని, యాచించే దశ నుండి శాసించే దశకు చేరుకుంటేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని నమ్మి తెలంగాణావాదాన్ని రాజకీయ సిద్ధాంతంగా మలచి తెలంగాణ రాష్ట్ర అవతరణకు సర్వం ధారపోసిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. విద్యార్థిదశ నుండే జయశంకర్తెలంగాణవాది అని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రజాస్వామ్యబద్ధమైన గాంధేయ పోరాటమే సరైన మార్గమని, జాతీయ స్థాయిలోనూ నాయకులను ఒప్పించి ఏకాభిప్రాయ సాధన ద్వారా పార్లమెంటులో తెలంగాణ బిల్లు పెట్టించి రాష్ట్రం సాధించు కోవచ్చునన్న మేధావి,ఆర్థికవేత్త, ఉపకులపతి, నిజాయితీగల ఉద్యమకారుడు జయశంకర్ సార్ అని ప్రధానాచార్యులు అన్నారు. వైస్



ప్రిన్సిపాల్ నాగు,అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి,శ్రీనివాసాచారి ఆచార్య జయశంకర్ తెలంగాణా రాష్ట్రోద్యమానికి అంకితమైన తీరును,త్యాగనిరతిని విద్యార్థులకు స్ఫూర్తి వంతంగా వివరించారు.కార్యక్రమానికి ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.హరిత అనుసంధాన కర్తగా వ్యవహరించగా అధ్యాపకులు శ్రీనివాస్,మధుసూదన్ రెడ్డి,డా.శంకర్, నర్సింహాచారి, శివశంకర్, ఉపేందర్, రవీందర్, సుభాషిణి కార్యాలయ సిబ్బంది వెంకన్న,సుదర్శన్,కార్తీక్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమానికి ముందు ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి అధ్యాపకులతో కలిసి పూ మాలవేసి నివాళులు అర్పించారు.

# నకిలీ విత్తనాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్



**డిండి, ఆగష్టు 6, ప్రభాతవార్త,** నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా అనుమానాలు ఇస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధ వారం మండల వ్యవసాయ అధికారి రెహానాతో కలిసి మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా అనుమానాలు ఇస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. నకిలీ విత్తనాలను విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్స్ గల దుకాణాల్లోనే విత్తనాలు, ఎరు వులు మందులను కొనుగోలు చేయాలన్నారు. విత్తన సంచులపై ఉండే క్యూఆర్ కోడ్ను స్కాన్చేసి సమగ్ర వివరాలను సరి చూసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన మందులు, ఎరువులు, విత్తనాలకు రశీదు తీసుకోవాలన్నారు. యూరియా కొరత లేకుండా రైతులకు ఎంఆర్పి ధరలకే విక్రయించాలని ఫర్టిలైజర్ నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో సీడ్ ఫామ్ ఏవో రామలింగేశ్వరరావు, మండల ఏవో రెహానా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుడి కి సాయం అందించిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 6



నకిరేకల్ వరంగల్ జిల్లా భీమదేవరపల్లి మండలం రత్నగిరి కి చెందిన అజయ్(17) దివ్యాంగుడు, నిరుపేద కుటుంబం, తల్లితండ్రులు అజయ్ కి 8 సంవత్సరాలు ఉన్నప్పుడు అనారోగ్యంతో మర ణించారు, ఇంటి పోషణ ఇబ్బంది పడు తున్నారని తెలుసుకొని నకిరేకల్ కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ బుధవారం వారి ఇంటికి వెళ్లి వంద కేజీల బియ్యం 3 నెలలకు సరిపడు నిత్యా వసరాలు, ఐదువేలరూపాయలు తాత వీరయ్యకి అందించి మానవత్వం చాటుకున్నారు. లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ మేము రెండు వందలా ఏనాభై మంది ఒక టీం గా ఏర్పడి, గత 6 సం.లుగా అందరం ప్రతి నెలరెండు వందల రూపాయలు జమ చేస్తూ వచ్చిన డబ్బులతో ఇలా కష్టాల్లో ఉన్న కుటుంబాలకి సాయం అందిస్తున్నామని తెలిపారు. ఆ కుటుంబం లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ కి ధన్యవాదాలు తెలిపింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుడు వినయ్ పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కట్టంగూర్ ఎస్ఐ మునుగోటి రవీందర్

**కట్టంగూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త,** సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహనతోపాటు అప్రమత్తంగా ఉండాలని కట్టంగూర్ ఎస్ఐ మునుగోటి రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని సాందీపని పాఠశాలలో విద్యార్థులకు బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయని తెలిపారు. పెరుగుతున్న సాంకేతికను ఆసరాగా చేసుకుని అక్రమార్కులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పోగుల రాములు, పోలీసు సిబ్బంది వెంకన్న, సతీశ్, దుర్గాప్రసాద్, గంట శంకర్, శ్రీను, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# పెద్దకాపర్తిలో ఎస్బీఐ సిఎస్పి కేంద్రం ప్రారంభం

గ్రామస్తుల సమయాన్ని ఆదా చేయడమే మా లక్ష్యం !!
చిట్యాల ఎస్బీఐ మేనేజర్ సతీష్



**చిట్యాల రూరల్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** గ్రామస్తులు బ్యాంకుల చుట్టూ తిరగకుండా, వారి సమయాన్ని ఆదా చేస్తూ, వృద్ధులు, మహిళలు కూడా సులభంగా బ్యాంకింగ్ సేవలు పొందేలా ఈ ఎస్బీఐ సిఎస్పి కేంద్రాన్ని ప్రారంభించామని చిట్యాల ఎస్బీఐ బ్యాంక్ మేనేజర్ సతీష్ తెలిపారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో బుధవారం పే పాయింట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన ఎస్బీఐ కస్టమర్ సర్వీస్ పాయింట్ (సిఎస్పి) ను ఆయన పే పాయింట్ జిల్లా మేనేజర్ కునుకు నరేష్ తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్బీఐ బ్యాంక్ మేనేజర్ సతీష్ మాట్లాడుతూ గ్రామ పరిసర ప్రాంతాల ఎస్బీఐ ఖాతాదారులు రోజుకు రూ. 30వేల వరకు నగదు జమ చేయడం, డ్రా చేసుకోవడం చేయొచ్చని వెల్లడించారు. మహిళా సంఘాల లావాదేవీలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఇకపై మీ గ్రామంలోనే బ్యాంక్ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. అదేవిధంగా పే పాయింట్ జిల్లా మేనేజర్ నరేష్ మాట్లాడుతూ ఈ కేంద్రం ద్వారా కొత్త ఎస్బీఐ ఖాతాలు ప్రారంభించవచ్చని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి భద్రత బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి అటల్ పెన్షన్ యోజన వంటి ప్రధానమంత్రి సామాజిక భద్రత పథకాలపై అవగాహన కల్పిస్తూ నమోదు ప్రక్రియలు కొనసాగిస్తాం అని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

# ఢిల్లీకి బయలుదేరిన నకిరేకల్ నియోజకవర్గ నాయకులు

నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగష్టు 6



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించాలని పార్లమెంట్ లో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ తరుపున ఢిల్లీలోని జంతర్ మంతర్ ధర్నాలో పాల్గొనడానికి నియోజకవర్గ నాయకులు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీకి బయలు దేరారు. ఖచ్చితంగా బిసి రిజర్వేషన్ను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఢిల్లీకి బయలుదేరిన వారిలో నార్కట్పల్లి మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, నకిరేకల్ మాజీ ఎంపీపీ రాష్ట్ర పీసీసీ నాయకులు చామల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, కట్టంగూర్ మండల అధ్యక్షులు పెద్ద సుక్కయ్య గౌడ్, రామన్నపేట మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నకిరేకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏసు పాదం,చిట్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, కేతేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్,చిట్యాల టౌన్ ప్రెసిడెంట్ పోకల దేవదాస్,జెడల చిన్న మల్లయ్య,నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్ గాజుల సుకన్య తదితరులు ఉన్నారు.

# అజాగ్రత్తగా ఉంటే... ముంచేస్తారు...

## సైబర్ క్రైమ్ డిఎస్ పి లక్ష్మీనారాయణ



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 6 ప్రభాతవార్త** సైబర్ మోసల పట్లఅజాగ్రత్తగా ఉంటే నిలువునా ముంచేస్తారని సైబర్ క్రైమ్ డి ఎస్ పి లక్ష్మీ  ్మనారాయణ అన్నారుఆయన సైబర్ జాగారుకత దివాస్ దినోత్స వం సందర్భంగా స్థానిక పోలీస్ ఆడిటోరియంలో ప్రగతి కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల నిర్వహించిన అవగాహన సదస్సులో పలు సూచనలు ఇచ్చారు,ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కువగా విద్యావంతులే సైబర్ నేరగాళ్ల బారిన పడి అనేకమోసాలకుగురవుతున్నారని వారి బారిన పడకుండా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడమే ఉత్తమ మార్గం అనిఅన్నారు,కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. డబ్బుల పోయాక బాధపడటం కంటే అవగాహనా తో వ్యవహరించి జాగ్రత్తగా ఉండాలని అన్నారు. చదువుకున్న విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉంటే తన చుట్టూ పరిసరాల్లో ఉన్న ప్రజలకు,వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం జరుగుతుందని దీంతోసైబర్ మోసాలు నిరోధించవచ్చునని, సైబర్ నేరగాళ్ల ప్రజలనూ మోసం చేస్తున్న విధానాన్ని కళాశాల యువతకు తెలియజేశారు. ప్రస్తుత కాలం లో జరుగుతున్న నేరాలు అయిన పీఎం కిసాన్ యోజన అంటూ ఏపీకే ఫైల్స్ వాట్సప్ లో ఫార్వర్డ్ చేస్తున్నారని,ఈ ఏపీకే ఫైల్ ఓపెన్ చేస్తే ఫోన్ హ్యాక్ కు గురి అయి డబ్బులు పోయే అవకాశం ఉంటుందని, జంప్డ్ డిపాజిట్ స్కీం, డిజిటల్ అరెస్టు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, సైబర్ బుల్లింగ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.మన ఆశ, అత్యాశ లే సైబర్ నేరగాళ్ల పెట్టుబడి అని, డబ్బులు ఎవ్వరు ఉరికే ఇవ్వరు అనే విషయాన్నీ ప్రజలు గ్రహించాలని అన్నారు. అలాగే బ్యాంక్ అదికారులు ఎవరు కూడా ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడగరు అనే విషయాలను గుర్తించాలని ,బ్యాంక్ వారు ఏలాంటి మెసేజ్ లు గాని, లింక్స్ పంపరని ఇట్టి విషయాలు యువత కుటుంబ సభ్యులకు తెలియజేయాలని, ఏమైన సందేహాలు ఉంటే బ్యాంక్ కు వెళ్లి నిర్ధారించుకోవాలి అని అన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం అంటూ ఏదైనా ప్రభుత్వ శాఖ వారు అని ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడిగితే చెప్పవద్దు ఆని అలాంటి వారు ఓటీపి అడుగరనే విషయన్ని గ్రహించాలని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930 కి సమాచారం ఇవ్వాలన్నారు,ఈ కార్యక్రమ లో నల్లగొండ డీఎస్ పి శివరాం రెడ్డి సైబర్ క్రైమ్ ఎస్.ఐ విష్ణు,టు టౌన్ ఎస్.ఐ సైదులు, సైబర్ క్రైమ్ హెడ్ కానిస్టేబుల్ రియాజ్,కానిస్టేబుల్ మోక్షి  డ్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా ఉన్న అర్బన్ కాలనీ

# మురికి కాలువలు స్థానిక సమస్యల పరిశీలన

*నల్గొండ టౌన్ ఆగస్టు 06, ప్రభాత వార్త:*



నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు అర్బన్ కాలనీలో మురికి కాలువల నిర్మాణం నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో రోడ్ల వెంట మురికి నీరు పారుతూ అస్తవ్యస్తంగా తయారైందని సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య అన్నారు. బుధవారం సిపిఎం 11వ వార్డు శాఖ ఆధ్వర్యంలో స్థానిక సమస్యల పరిశీలనలో భాగంగా బుధవారం అర్బన్ కాలనీలో సిపిఎం బృందం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ.. కాలనీకి ప్రధాన కేంద్రంగా ఉన్న గ్రౌండ్ వినాయక మండపం పక్కన నిర్మించిన మురికి కాలువ మురికి నీరు ఎటు పోకుండా నిలువ ఉండి దోమలు పెరిగి అక్కడి ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు. త్వరలో జరగబోయే వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజలంతా అక్కడికి వస్తారని దాని దృష్టిలో పెట్టుకొని మురికి కాలువ సరిచేసి నీరు తూర్పు వైపు ప్రవహించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. మసీదు వెనుక భాగం ఉన్న మోరి పడమర వైపు రోడ్డు లేకున్నా రోడ్డు నిర్మించిన సందర్భంలో అటువైపు నీళ్ల మళ్లించారని ప్రస్తుతం అక్కడ ఇండ్ల నిర్మాణం జరుగుతున్నందున మురికి కాలువ కు కట్ట వేయడంతో రోడ్డు మీద మురికి నీరు నిలిచిపోయి దోమలు విపరీతంగా పెరిగాయని అన్నారు. అక్కడ నుంచి తూర్పు వైపు నీరు ప్రవహించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాలనీలో బోర్ వాటర్ గేట్ వాల్ లోకి మురికి నీరు చేరుతుందని దాని ద్వారా నీరు కలుషితమై కాలనీ ప్రజలంతా తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మున్సిపల్ అధికారులు అర్బన్ కాలనీ సందర్శించి అవసరమైన అన్నిచోట్ల మురికి కాలువలు నిర్మించాలని గ్రౌండ్ చెత్త చెదారంతో నిండిపోయిందని అది శుభ్రం చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యురాలు దండంపల్లి సరోజ, శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య, శాఖ సభ్యులు దండంపల్లి మారయ్య, పల్లె నగేష్, పామనగుండ్ల రాజు, కాలనీవాసులు ముచ్చర్ల విజయ్, దాసరి ప్రశాంత్, గడిగల సత్తెమ్మ, ముగుదాల లింగమ్మ, శరత్, కళ్యాణి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహా పూర్ణాహుతి

*కట్టంగూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త,*



లోక కళ్యాణార్థం స్థానిక శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయంలో చేపట్టిన ఏకాదశి మహా యజ్ఞం గత రెండేళ్లుగా నిర్విఘ్నంగా కొనసాగుతోంది. ద్వితీయ సంవత్సర ఆఖరి ఏకాదశి యజ్ఞం మంగళవారం ముగిసింది. ద్వితీయ వార్షిక యజ్ఞ పరి సమాప్తాన్ని పురస్కరించుకొని బుధవారం ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ, రామడుగు అశ్విన్ శర్మ ఆధ్వర్యంలో పూర్ణాహుతి ఘనంగా నిర్వహించారు. అంతకుముందు లక్ష్మీనారాయణ స్వామి విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రామడుగు శశిరేఖ కొత్త శోభ, కొంపల్లి మంగమ్మ, కడవేరు కృష్ణవేణి, గుడిపాటి పద్మ, మిట్టపల్లి స్వాతి, ఇల్లందుల మణెమ్మ, చెవుగాని లక్ష్మి ఇల్లెందుల సంధ్య, బండారు నాగమణి, మీలా పావని, దోరేపల్లి పద్మ, పోగుల పూలమ్మ, జెల్లా ఇందిరమ్మ, చెరుకు శంకరమ్మ, రెడ్డిపల్లి మనోహర్, వోరుగంటి రమేష్,ఉష దంపతులు, బండారు అరుణ్ జ్యోతి దంపతులు, రెడ్డిపల్లి సైదులు, తప్సీ నవీన్, కాపుగంటి గోపి, కోమటి భాస్కర్, రాపోలు విజయ్ కుమార్ ఉన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**కట్టంగూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త,** కట్టంగూరు మండలం మధ్యన భోజన కార్మికులు బుధవారం వారి సమస్యలను సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ వేతనాల బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ చలో హైదరాబాద్ కమిషనరేట్ ముట్టడి కార్యక్రమాన్ని వెళ్తున్న మధ్యాహ్నం భోజన కార్మికులను ముందస్తుగా అరెస్టు చేయడం సరైనది కాదని సిఐటియు జిల్లా నాయకులు పెంజర్ల సైదులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అక్రమ అరెస్టులు ఇంకెన్ని రోజులు ఈ నిర్బంధాలు ఇంకా ఎన్ని రోజులు ఇలాంటి నిర్బంధాల తోటి ఉద్యమాలను ఆపలేరని, కార్మిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బిల్లులను గ్రీన్ ఛానల్ ద్వారా ఇవ్వాలని, గుడ్లు ప్రభుత్వం సరఫరా చేయాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా వారిని నిర్బంధంగా అరెస్టు చేయించడం మానుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అరెస్ట్ అయిన వారిలో మధ్యాహ్న భోజన కార్మికులు మాచర్ల యాదమ్మ, కంకణాల శోభ రాణి, కొప్పు మంగమ్మ ఉన్నారు.



# నల్లగొండ వార్త

# బిడ్డలకు తల్లిపాలే శ్రేయస్కరం


*చిట్యాల రూరల్, ఆగస్టు 06, ప్రభాతవార్త :*



నవజాత శిశువులకు తల్లిపాలు శ్రేష్ఠమైనవని ఏఎన్ఎంలు అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని చిట్యాల మండలంలోని గుండ్రాపల్లి, వెలిమినేడు, చిన్నకాపర్తి, బోయగుబ్బ, వట్టిమర్తి, ఉరుమడ్ల గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు తల్లిపాలు ఇవ్వడంపై కలిగే ప్రయోజనాలను తల్లులు, గర్భిణి, బాలింతలకు వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రసవమైన గంటలోపే బాలింత తనకు పుట్టిన పసిపాపకు ముర్రుపాలు తప్పనిసరిగా తాగించాలని, అప్పుడే బిడ్డకు రోగనిరోధక శక్తి పెరిగడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. శిశువుకు మాంసకృత్తులు, కొవ్వులు, పిండి పదార్థాలు, ద్రవాలన్నీ తల్లి ముర్రుపాల ద్వారానే అందుతాయని తెలిపారు. మొదటి ఆరు నెలలు తల్లిపాలే తాగించాలని, ఏడో నెల నుండి అనుబంధ పోషకాహారంతోపాటు రెండేళ్ల వరకు పాలు ఇవ్వాలని సూచించారు. దీంతో శిశువులో వ్యాధి నిరోధక శక్తి పెరిగి వ్యాధులు తక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. తల్లిపాలు అమృతంతో సమానం అని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ టీచర్లు కోరారు. అంగన్వాడీ ద్వారా ప్రభుత్వం అందించే పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను వివిధ ఆకృతులలో ప్రదర్శించారు. పలుగ్రామాల్లో అవగాహన ర్యాలీలు చేపట్టారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాలలో సూపర్వైజర్ సునీత, ఏఎన్ఎంలు సరస్వతి, సాయివాణి, మల్లీశ్వరి, హేమలత, శ్రీలత, నాగమణి, శాంత, నాగరాణి, విజయ, స్వరాజ్యం, అంగన్వాడీ టీచర్లు లక్ష్మమ్మ, జంగమ్మ, ఇందిర, కళమ్మ, రేణుక, అండాలు, పద్మ, సునీత, ధనలక్ష్మి, నాగేంద్రమ్మ, విజయలక్ష్మి, లింగమ్మ, హేమలత, సైదమ్మ, నవనీత, ధనమ్మ, ఇందిర, అరుణ, ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాస్ రెడ్డి, హేమలత, ఉపాధ్యాయులు సరస్వతి, గోపగోని శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు పద్మ, పుష్పలత, స్రవంతి, శంకరమ్మ, మంగమ్మ, లక్ష్మీదేవమ్మ, ఆయాలు నీలమ్మ, జయమ్మ, కవిత, కిష్టమ్మ, లక్ష్మమ్మ, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల మరమ్మతుల పనులు పరిశీలన

*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఆగష్టు 07:*



మండల కేంద్రంలోని స్థానిక ప్రైమరీ పాఠశాల శిధిలవస్థకి చేరగా మరమ్మతుల పనులకు అయ్యే ఖర్చులు అంచనా వేశారు డి ఇ నర్సింహా రెడ్డి ఏ ఈ వినయ్ బుధవారం పాఠశాలను సందర్శించి భవనం లోని అన్ని గదులలోఅవసరాలని సంబంధించిన మెటీరియల్ అంచనా వేశారు అదేవిధంగా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి వీలు అయినంత త్వరగా మరమ్మతుల పనులని ప్రారంభించాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో మండల విద్య అధికారి శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి మధు ప్రధానోపాధ్యాయురాలు సులోచన రాణి ప్రభాకర్ రెడ్డి సైదిరెడ్డి కాంట్రాక్టర్ నాగిరెడ్డి తదితరులు ఉన్నారు

# యాదగిరిగుట్టలో సాంప్రదాయంగా ముగిసిన పవిత్రోత్సవాలు

యాదగిరిగుట్ట, జులై 6 ప్రభాతవార్త

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మ నరసింహ స్వామి ఆలయంలో మూడు రోజులుగా కొనసాగిన పవిత్రోత్సవాలు బుధవారం






ముగిసాయి 4వ, తేదీన ప్రారంభమైన పవిత్రోత్సవాల్లో భాగంగా ద్వార తోరణ ధ్వజకుంభారాధన, చతుఃస్థా నార్చన, మూల మంత్ర, పరిహారా శాంతి, ప్రాయశ్చిత్త హోమాలు, శాలబలి, మహా పూర్ణాహుతి, పవిత్ర అవరోపణం, మహాకుంభ ప్రోక్షణం, పండిత సన్మానం, వేద ఆశీర్వచనం తో ఉత్సవాలకు పరిసమాప్తి పలికిన ఆలయ అర్చకులు. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ కనుల పండుగగా పవిత్రోత్సవాలు నిర్వహించారు. ఆలయ ఈఓ వెంకట్రావు, ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి, ఆలయ అధికారులు, భక్తులు పవిత్రోత్సవాల్లో



పాల్గొన్నారు. పవిత్రోత్సవాలు సందర్భంగా రద్దైన ఆర్జిత సేవలు నేటి నుండి పునరుద్ధరణ

# సేవలకు సలాం కొట్టి .. రాఖీ కట్టి

## .. గ్రీన్ ఉడ్ పాఠశాల విద్యార్థినిల ముందస్తు రాఖీ వేడుకలు





జ హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 6 ప్రభాతవార్త

ప్రజలకు నిత్యం సేవలందిస్తున్న ప్రభుత్వ అధికారులకు, బ్యాంకు సిబ్బందికి, అలాగే వివిధ ప్రజాసేవల్లో పాల్గొని వారికి బుధవారం పట్టణంలోని గ్రీన్‌ఉడ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థినిలు తాము స్వంతంగా రూపొందించిన మూడు రంగులు కలిసిన తిరంగి రాఖీలను కట్టి ముందస్తుగా రాఖీ పండుగ వేడుకలు వినూత్నంగా నిర్వహించి అధికారుల మన్ననలు పొందారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలు హుజూర్‌నగర్ సిఐ జి.చ రమందరాజు, ఫైర్ ఆఫీసర్ సుబ్బరామిరెడ్డి, సిబ్బంది అలాగే వివిధ బ్యాంకుల మేనేజర్లకు న్యాయస్థానంలోని న్యాయవాదులకు, వైద్య, మున్సిపల్, తపాలా శాఖ సిబ్బందికి ఈ సందర్భంగా రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి తమ అభిమానాన్ని పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి చాటుకున్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల చైర్మన్ సరిత మర్రెడ్డి, ప్రిన్సిపాల్ రాజారెడ్డి, డ్రాయింగ్ టీచర్ నాగవేణి, సోషల్ టీచర్ అనూష, విద్యార్థినిలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జయశంకర్‌సార్ ఆశయాలను అమలు చేయాలి



మేళ్లచెరువు ఆగష్ట్ 6 ప్రభాతవార్త

స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించా రు. పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ జయశంకర్‌సార్ ఆశయాలను అమలు చేసేందుకు ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపాలని కోరారు. తహసిల్దార్ కార్యాలయంలో, మండల విద్యాకార్యాలయంలో, మండలంలోని అన్ని గ్రామపంచాయితీల కార్యాల యాలలో, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జయశంకర్ జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో తహసిల్దార్ నూకల రాజేందర్‌రెడ్డి, మం డల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి, మహ్మద్ అబ్దుల్ సుభానీ, గోపిశెట్టి చంద్రకళ, షేక్ అబ్దుల్ రహమాన్, మహ్మద్‌అబ్దుల్ ఫరీద్, ఆకాశపు పవన్‌కుమార్, మోసిన్, గురవారెడ్డి, ఉపేందర్, నాగేంద్రబాబు, రషీద్, రామకృష్ణ, సునిత, వెంకటేశ్వర్లు, శ్యాంకుమార్, దీప్తి, రాజశేఖర్‌రెడ్డితోపాటు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి




...ఆలేరు ఆగస్టు 6 ప్రభాతవార్త

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫె సర్ జయశంకర్ ఆశ సాధ నకు కృషి చేయాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల వేదిక కన్వీనర్ మొరిగాడి వెంకటేష్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు పురస్కరించుకొని బుధవారం ఆలేరు పట్టణంలో టీఎన్జీ భవనం ముందు ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. జయశంకర్ సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమం లోరాచకొండ జనార్దన్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, ఆడెపు బాలస్వామి, పద్మ సుదర్శన్, పోరెడ్డి శ్రీనివాస్, మొరిగాడి. ఇందిరా, గుజ్జ అశోక్, పాశికంటి. శ్రీనివాస్, జెల్లీ నర్సింలు, బేతి రాములు, సీసా రాజేష్ ఇక్కిరి సహదేవ్, మందుల కృష్ణ, కూతటి ఆంజన్ టీంకు, వెంకట్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్వాప్నికుడు ప్రొఫెసర్ జయశంకర్

జ హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 6 ప్రభాతవార్త



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడు, ఉద్యమకర్త దివంగత ప్రొఫెసర్ జయశంకర్ అని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం తాతరాజు శ్రీనివాస్ అన్నా రు. గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దివంగత ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి ఉమ్మడి రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను విద్యార్థిగా, ప్రొఫెసర్‌గా ఎలుగెత్తి చాటిన గొప్ప తెలంగాణవాది ప్రొఫెసర్ జయశంకర్ అన్నారు. అలాగే పట్టణంలోని మున్సిపాల్టీలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్టీ సిబ్బంది డి.రామారావు, అజయ్, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు అన్నదానం

జ హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 6 ప్రభాతవార్త



పట్టణంలోని జిప్సి అనాధాశ్రమంలో బుధవారం పట్టణానికి చెందిన వేముల రవి లక్ష్మి దంపతులు తమ కుమార్తె దివంగత వేముల ధాత్రి 5వ వర్ధంతిని పురస్కరిం చుకొని చిన్నారులకు అన్నదానం, వస్త్రదానం అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేద అనాధ విద్యార్థులకు ఆకలి తీర్చే విధంగా కుమార్తె జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు ధన్‌పాల్, చిన్ని, ఆకుల రాము, భరధ్వాజ్, ఫణినాయుడు, వీరకుమారి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సామూహిక కుంకుమార్చన,





రాజపేట ఆగస్టు 6 ప్రభాతవార్త

రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం ఆధ్వర్యంలో శ్రావణ శుద్ధ ఏకాదశి మంగళవారం రోజున శ్రావణమాస ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. రాత్రి 7 గంటల నుండి శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం వారిచే సకల దేవతా నిలయం శ్రీ రామకృష్ణ సాయి మందిరం లో ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ గుప్తా ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి సేవా కమిటీ సభ్యుల సహకారంతో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ శ్రావణమాస ప్రత్యేక పూజలు సామూహిక కుంకుమార్చనలు లలితా సహస్రనామ పారాయణములు, శాకంబరి అలంకరణ, వడి బియ్యం సమర్పణ మంగళ నిరాజనం సేవ, అమ్మవారికి పంచామృతాభిషేకాలు, విశేష నైవేద్య నివేదన మహదాశీర్వచన0 నిర్వహించారు. ధార్మిక ఆధ్యాత్మిక భక్త మహాశయులు విశేష సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి జగన్మాత కృపకు పాత్రులయ్యారు. బుధవారం వడి బియ్యం శాకంబరి ప్రసాదాలతో సామూహిక అన్న ప్రసాద వితరణ చేశారు. పూజా కార్యక్రమాలను అద్భుతంగా నిర్వహించి ముత్తైదువులకు ఆశీర్వచనం చేసిన ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ దంపతులకు శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం ప్రత్యేకంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# రాజుకు డాక్టరేట్ అవార్డు

..రాజపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల అధ్యాపకులు బామండ్ల రాజుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగులో డాక్టరేట్ ప్రకటించింది. నిరుపేద కుటుంబంలో పుట్టి చదువు మాత్రమే తన బ్రతుకును ఉన్నతంగా మార్చగలదని నమ్మి, ప్రైవేట్ ఉద్యోగం వదిలేసి ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన పిజి తెలుగు ఎంట్రెన్స్ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 6వ ర్యాంక్ సాధించాడు బామండ్ల రాజు. ఆ తర్వాత పీజీ తెలుగు పూర్తయ్యేలోపు యూజీసీ నిర్వహించిన నెట్ పరీక్షలలో ఆల్ ఇండియా టాప్ టెన్ లో జేఆర్ఎఫ్ (జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్) గా సెలెక్ట్ అయ్యాడు. ఆ తర్వాత జె ఎన్ టి యు నిర్వహించిన గురుకుల పీజీటీ తెలుగు పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 12 ర్యాంక్ సాధించాడు. టి ఆర్ టి లో ఉమ్మడి మెదక్ జిల్లాలో 8 వ ర్యాంకు సాధించాడు. ఆ తర్వాత జె ఎన్ టి యు నిర్వహించిన గురుకుల జెల్ తెలుగు పరీక్షలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించి తన సత్తా చాటాడు. అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీలో ఖిఖినీలా జంగయ్య కవిత్వం సమగ్ర పరిశీలనఖిఖిఅనే అంశం పైన వెలుదండ నిత్యానందరావు పర్యవేక్షణలో పిహెచ్.డి పూర్తి చేసి డాక్టరేట్ పట్టా పొందాడు. ఈ నెల 19న ఉస్మానియా యూనివర్సిటీలో జరగనున్న 84వ, స్నాతకోత్సవంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ వర్మ మరియు ఇస్రో చైర్మన్ డా.వి. నారాయణన్ చేతుల మీదుగా డాక్టరేట్ తీసుకోబోతున్నారు. ప్రతిభకు పేదరికం అడ్డు కాదని, కృషి, పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చుని నిరూపించాడు. గురుకుల అధ్యాపకులు బామండ్ల రాజుకు డాక్టరేట్ రావడంతో గురుకు కళాశాల ప్రిన్సిపాల్ సహోపాధ్యాయులు, రాజపేట మండలం జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్ అభినందనలు తెలిపారు.

# మూడు నెలలు కావస్తున్న సురక్ష సిబ్బంది వేతనాలు కరువు

యాదగిరిగుట్ట, ఆగస్టు 6 ప్రభాతవార్త

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారి క్షేత్రంలో పనిచేస్తున్న సురక్ష ఉద్యోగుల వేతనాలు మూడు నెలలు కావస్తున్న చెల్లించలేదు. దీంతో బుధవారం పలువురు సురక్ష ఉద్యోగులు తమ గోడును ప్రభాతవార్తకు చెప్పుకున్నారు. వేతనాల చెల్లింపులో ఎందుకు జాప్యం అవుతుందో తమకు అర్థం కావడం లేదని అసలే తక్కువగా ఉన్న వేతనాలు కూడా సక్రమంగా రాకపోవడంతో తమ కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదనతో తెలిపారు. ఇప్పటికైనా తమ బాధను అర్థం చేసుకొని ప్రతి నెల వేతనాలు సక్రమంగా చెల్లించాలని బకాయి వేతనాలు వెంటనే అందివ్వాలని తెలిపారు.

## ఆచార్య జయశంకర్ సార్ ఆశయ సాధనకు అందరు కృషి చేయాలి

*మిర్యాలగూడ. ఆగస్టు 6 ప్రభాతవార్త:*

తెలంగాణ సిద్ధాంతకర్త, తొలి,మలి తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ జాతిపిత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయ సాధనకు అందరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం జయశంకర్ సార్ జయంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన జయశంకర్ సార్ విగ్రహం వద్ద విశ్వకర్మ కార్పెంటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధనలో ప్రధానమైన సకల జనుల



సమ్మెను ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, రాజకీయ పార్టీలకతీతంగా ఉద్యమస్ఫూర్తితో తెలంగాణ సమాజాన్ని ఏకం చేసి న దిక్సూచి జయశంకర్ సార్ అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు, వార్డ్ ఇన్చార్జిలు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులున్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటండి

*. మిర్యాలగూడ. ఆగస్టు 6 ప్రభాతవార్త:*

కాలుష్య నియంత్రణకు పాటుపడే ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా మొక్కలు నాటాలని వనజీవి రామయ్య స్ఫూర్తితో పని చేసే పర్యావరణ కార్యకర్తలు కోరారు. బుధవారం మండలంలోని కాల్వ పల్లి గ్రామంలో ఇస్లావత్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో పర్యావరణ కార్యకర్తలు అవిరెండ్ల సందీప్, ఎస్.కె రూహిద్ తదితరుల సహకారంతో తమ గ్రామంలో ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటాలనే సంకల్పంతో నర్సరీని ఏర్పాటు చేశారు. అందుకు అవసరమైన విత్తనాల సేకరణలో భాగంగా వారి మిత్రబృందం వివిధ రకాల పండ్ల, నీడనిచ్చే మొక్కలను పెంచేందుకు అవసరమైన విత్తనాలను మూడు నెలల క్రితం అందించినట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో దైద శ్రీనివాస్, ఉ బ్బపల్లి రాజు, దైద కిరణ్, నందిపాటి నరేష్, విష్ణు, అవినాష్, రమేష్, పవన్, రాజ్ కుమార్, మనీ, సైదులు తదితరులున్నారు.

## విద్యారంగం ,సంక్షేమ రంగాన్నీ గాలికోదిలేసిన సర్కార్

*మిర్యాలగూడ . ఆగస్టు 6 ప్రభాతవార్త*



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూలై 30 నుంచి ఆగస్టు 6 వరకు సంక్షేమ హాస్టళ్ళసంరక్షణ ప్రభుత్వ విద్య పరిరక్షణకై చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర ముగింపు సందర్భంగా పట్టణంలో 3000 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు మాట్లాడుతూ గత 8 రోజుల పాటు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎండల్లో ఎన్నుకుంటూ వానల్లో తడుచుకుంటూ విద్యార్థుల సమస్యలను అధ్యయనం చేసిన నల్గొండ జిల్లా కమిటీకి యాత్ర బృందానికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మార్పు రావాలి కాంగ్రెస్ రావాలని చెప్పి ఎన్నికల సమయంలో అనేక మాటలు చెప్పిన ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన తర్వాత గాలి మోటర్ లో తిరిగి విద్యారంగాన్ని గాలికి వదిలేసి సంక్షేమ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ విద్యారంగాన్ని గాలికి వదిలేసి సంక్షేమ రంగాన్ని పూర్తిగా ఏ మాత్రం పట్టించుకోకుండా పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు.రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులను పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 20 నెలలు గడుస్తున్నా ఒక్క నెల కూడా ఏ ఒక్క ప్రజాప్రతినిధి గాని మంత్రులది గాని జీతాలు కనీసం ఒక నెల బకాయిలో లేవు కానీ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అంటూ విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం దుర్మార్గం అన్నారు.ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలకు సొంతభవనాలు కట్టించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలలో విద్యార్థులకు కనీసం వాష్రూమ్స్ లేక విద్యార్థులు క్యూ కట్టడమేనా ప్రజాపాలనా అని అన్నారు. అదేవిధంగా ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,సంక్షేమ హాస్టల్ లో ఉండే పేద మధ్యతరగతి విద్యార్థులకు ఇప్పటివరకు రెండు చేతుల బట్టలు మరియు దుప్పట్లు విద్యార్థులకు ఇవ్వవలసిన కనిస వస్తువులు కాస్మోటిక్ చార్జీలు, మెస్ ఛార్జీలు, విడుదల చేయకుండా విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనం పది రూపాయలతో విద్యార్థులు రుచికరమైన భోజనం ఏ విధంగా తింటారో రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మూడావత్ రవినాయక్.ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి మ్మ, ఎస్ఎఫ్ఐ నాయకులు ధీరావత్ శ్రీను నాయక్, కుర్ర సైదా నాయక్, కుంచం కావ్య,కోరే రమేష్, ముస్కు రవిందర్,మారుపాక కిరణ్, స్పందన, జగదీష్ జగన్ నాయక్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు

## సామాజిక సేవే లక్ష్యంగా పనిచేస్తా

*మిర్యాలగూడ. ఆగస్టు 6 ప్రభాతవార్త.*

పుట్టినరోజు, పెళ్లిరోజు అంటూ తనను వ్యక్తిగత ఆర్భా టాలకు పోకుండా ఎమ్మెల్యే బిఎల్ఆర్ స్ఫూర్తితో సామాజిక సేవే లక్ష ్యంగా పనిచేస్తానని 25 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి అన్నారు. బుధవారం తమ 26వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా జి జె ఆర్ యువసేన సభ్యుల ఆధ్వర్యంలో నిరాశ్రయులైన పేదలకు దుస్తులు,భోజనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక మాధ్యమ కన్వీనర్ పాతూరు శరత్ పాల్గొని మాట్లాడుతూ యువసేన సభ్యులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా గోదాల జానకిరామ్ రెడ్డి కవిత దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిజేఆర్ యువసేన సభ్యులు సైదిరెడ్డి. శ్రీనివాస్ రాథోడ్. చిన్న రాజు. శంకర్.నవీన్.అరుణ్. అభిరామ్. కృష్ణ



## బిఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన చిరుమర్తి



*నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 6*

నార్కట్పల్లి పట్టణానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు,చెరువుగట్టు దేవాలయ మాజీ ధర్మకర్త బొబ్బలి దేవేందర్ అనారోగ్య కారణంగా చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య బుధవారం దేవేందర్ నివాసానికి వెళ్ళి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆయన వెంట స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహారం కిట్ల పంపిణీ

*త్రిపురారం. ప్రభాతవార్త:*



అంటువ్యాధి అయిన క్షయను నిర్మూలించేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మందులతో పాటు పేదరికంలో ఉన్న వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ఉచితంగా అందించే పోషకాహార కిట్లను సద్వినియోగం చేసుకోవాలని పెద్దదేవు లపల్లి వైద్యాధికారి టి. ప్రియాంక అన్నారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధిగ్రస్తులకు ఉచిత పోషకాహార కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయ రహిత సమాజం కొరకు ప్రజా భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న వైద్యారోగ్యశాఖ సేవలను వినియోగించుకోవడంతోపాటు వ్యాధి నిర్మూలన పట్ల అప్రమత్తతో కూడిన అవగాహన అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య సిబ్బంది, లబ్ధిదారులు తదితరులున్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యత పై అవగాహన

*త్రిపురారం. ప్రభాతవార్త:*

ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. వైద్య ఆరోగ్యశాఖ, అంగన్వాడీ కేంద్రాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే తల్లిపాల వారోత్సవాలు ఐసిడిఎస్ సూపర్వైజర్లు, వైద్యారోగ్య సిబ్బంది తల్లిపాల వినియోగం, ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ గోపిశెట్టి మల్లేశ్వరి, వైద్య ఆరోగ్యశాఖ సూపర్వైజర్ కమలమ్మ లు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు,బాలింతలు, చిన్నారులు అంగన్వాడి కేంద్రాల్లో అందిస్తున్న పోషక విలువ లతో కూడిన బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి ముర్రు పాలు పట్టించాలని, వాటి వల్ల రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు అవివారికి అమృతాల పని చేస్తాయన్నారు. తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టకరమని వాటి ప్రాధాన్యతను తెలుసుకొని చిన్నారులకు వాటిని అందించాలన్నారు. పోషకాహార లోపంతో ఇబ్బందులు పడుతున్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంజనపల్లి, నీలాయగూడెం, బొ ర్రాయి పాలెం, పాల్తి తండా ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వనజ, అంగన్వాడీ టీచర్లు శైలజ, ఏ లేశ్వరి, మంగమ్మ, సరిత, సుజాత, ప్రమీల, మమత, వసంత, నాగలక్ష్మి మ్మ, మొండి కత్తి కవిత, ఏఎన్ఎంలు నాగలక్ష్మి మ్మ, రాములమ్మ, జ్యోతి, లీలావతి, బాలువైద్యారోగ్య సిబ్బంది భవాని తదితరులున్నారు.

## సంక్షేమ పథకాల అమలులో వివక్ష తగదు

*త్రిపురారం.ప్రభాతవార్త:*



ప్రజా పాలన పేరుతో ఇందిరమ్మ రాజ్యం స్థాపిస్తామన్న కాంగ్రెస్ నాయకులు మాటలు నీటి మూటలుగా మారి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందటంలో వివక్ష చూపుతున్నారని బారాస మండల అడహాక్ కమిటీ అధ్యక్షులు పామోజు వెంకటాచారి అన్నారు. సాగర్ మాజీ ఎమ్మెల్యే, బారాస నియోజకవర్గ ఇన్చార్జి నోముల భగత్ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఏజెండాగా పార్టీ చేపట్టిన "ప్రజలకు అండ బారాస జెండా" కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని కొణతాలపల్లి గ్రామంలో పార్టీ ప్రతినిధి బృందం ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరచడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను గాలికి వదిలేసి ప్రజా సంక్షేమాన్ని మరిచిందన్నారు. గత బారాస ప్రభుత్వ హయాంలో పేదల సంక్షేమం కొరకు ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి,సంక్షేమ పథకాలు పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరిచిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనుముల శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, బైరం కృష్ణ, సైదులు, శీను, బిక్షం, గోపయ్య తదితరులున్నారు.

# కాల్వ ఇలా సాగునీరు వెళ్ళేది ఎలా : చెత్త చెదారంతో నిండిపోయిన ఆర్ 3 కాల్వ

**నేరేడుచర్ల ,ఆగస్ట్ 6, ప్రభాతవార్త:**
జాన్‌పహాడ్ మేజర్ కాలువ పరిధిలోని ఆర్ 3 కాల్వ చెత్త చెదారంతో పూడికతో నిండి అద్వాన స్థితికి చేరి కాలువలో సక్రమంగా నీరు సరఫరా కాని దుస్థితికి చేరింది. ఆర్ 3 కాలువ సాగు నీటి కాలువ అయినప్పటికీ పలువురు పలు రకాలుగా ఉపయోగించడం వలన సాగు కాలువ మురుగు కాలువగా తయారయింది. ఈ కాలువ నేరడుచర్ల పట్టణంలో నడిబొడ్డు నుండి ప్రవహిస్తుంది. పట్టణ భాగం వరకు ప్రవహించే కాలువ కట్టపై అనేకమంది నిర్మాణాలు చేసి నివాసం ఉంటూ చెత్త చెదారం తో పాటు మలమూత్రాలు కాలువలకు వచ్చేలా ఏర్పాటు చేసుకోవడము, నివాస గృహాల నుండే కాకుండా చికెన్ మటన్



వ్యాపారులు కూరగాయల వ్యాపారులు వ్యర్థ పదార్థాలు ప్లాస్టిక్ గ్లాసులు కాలువలోనే వేస్తున్నారు. దీని వలన కల్వర్టుల వద్ద తూముల వద్ద చెత్త చెదారం పేర్కొనిపోయింది. ఈ కాల్వ జాన్‌పహాడ్ మేజర్ నుండి సుమారు 7 కిలో మీటర్లు ప్రవహిస్తూ 3700 ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంతో కాలువలు ఏర్పాటు చేశారు. రామగిరి, చిల్లేపల్లి, దిర్శించర్ల, ముత్యాలమ్మకుంట, జగనతండా, ముసొద్దు తండా, కోటయ్యగూడెం తదితర గ్రామాలకు సాగు నిరంజన్ లక్ష్యంతో ఏర్పాటు చేసిన కాలువలో అక్రమ కట్టడాల వలన వ్యర్థ పదార్థాలు వేసి పలు రకాలుగా ఉపయోగించడం వలనకాలువ ఆనవాలు కోల్పోతుంది. ఈ కాల్వ ఆధునీకీకరణకు నిధులు మంజూరైనప్పటికీ నిర్మాణ పనులు చేపట్టడంలో జాప్యం జరుగుతుండడంతో మరింత అద్వాన స్థితికి చేరుకుంది. వెంటనే ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని ఈ కాలువ ఆధునీకరణ పనులు చేపట్టి సక్రమంగా సాగునీరు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**హుజూర్‌నగర్ రూరల్, ఆగస్ట్ 06,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కరక్కాయలగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ఇంచార్జ్ హెచ్‌ఎం బొల్లం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్తగా, రాష్ట్ర ఏర్పాటుకు నాయకత్వం వహించి ప్రజలను, నాయకులను ఏకతాటిపైకి తీసుకువచ్చి మన నీళ్లు, నిధులు,నియామకాలు మనకే కావాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరికి చేయాలని అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి రామకృష్ణ,ఆర్ శ్రీనివాస్ రావు, నెహ్రు నాయక్, జయరాం, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల అరెస్ట్

**నేరేడుచర్ల,ఆగస్టు 6 ,ప్రభాతవార్త:**



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బుధవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికితరలి వెళుతుండగా నేరేడుచర్ల లో మధ్యాహ్న భోజన కార్మికులను పోలీసులుఅరెస్టు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ నిలా రామ్మూర్తి మాట్లాడుతూపోలీసులు మధ్యాహ్న భోజన కార్మికులనుఅక్రమ అరెస్టు చేశారన్నారు. సమస్యల పరిష్కారం కొరకు చలో హైదరాబాద్ కార్యక్రమానికి నేరేడుచర్ల నుండివెళుతుండగా అక్రమంగా అరెస్టుచేయడంప్రజాస్వామికమన్నారు, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు అక్రమ అరెస్టుల ద్వారా పరిష్కారం కావని చర్చల ద్వారా మాత్రమే సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రభుత్వం వెంటనే మధ్యాహ్న భోజన కార్మికులతో చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు మొగిలిచర్ల రుద్రమ్మ చందమల్ల మంగమ్మ కృష్ణకుమారి తదితరులు ఉన్నారు.



## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**నేరేడుచర్ల, ఆగస్టు 6, ప్రభాతవార్త:**



నేరేడుచర్ల లో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితిజిల్లా సహాయక కార్యదర్శి కొమర్రాజు వెంకట్, బీసీ జేఏసీ కన్వీనర్ బొడ్డుపల్లి సుందరయ్య, మాజీసర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, సీలోజు సురేంద్రచారి, వజ్రాల లింగాచారి, కటకం సత్యనారాయణ చారి, కటకం వెంకన్న చారి, భాస్కరాచారి, లక్ష్మయ్య చారి, శివ, సైదాచారి, శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సురభి మంగమ్మ మృతి పట్ల సంతాపం

**హుజూర్‌నగర్ టౌన్ , ఆగస్టు 6, ప్రభాతవార్త :**



బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు సురభి ఉపేందర్ మాతృమూర్తి సురభి మంగమ్మ మృతి బాధాకరమని పలువురు బి ఆర్ ఎస్ పట్టణ నాయకులు అన్నారు.హుజూర్ నగర్ పట్టణంలోని 13 వ వార్డుకు చెందిన సురభి మంగమ్మ అనారోగ్యం తో బుధవారం మృతి చెందగా ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నాయ కులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అలాగే మంగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చె ప్పారు. ఈ కార్యక్రమంలో హుజుర్ నగర్ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లం కొండ అమర్ గౌడ్, మాజీ మున్సి పల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, రామిశెట్టి రాము, వా ర్డు ఇంచార్జి చంద్రమోళి, కస్తాల నగేష్, జనగ వినయ్, పచ్చిపాల మహేష్, రవీందర్, షేక్ బాల సైదా, కస్తాల ప్రకాశం, వెంకన్న, తిరపయ్య, సైదులు, వంశీ, ఇతర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రహదారుల వెంట పిచ్చి మొక్కల తొలగింపు

**నేరేడుచర్ల, ఆగస్టు 6, ప్రభాతవార్త:**
నేరేడుచర్ల మున్సిపాలిటీ లో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం 66వ రోజు రహదారుల వెంట పిచ్చి మొక్కలను తొలగించి మురుగు కాలువలను పరిశుభ్రం చేశారు, 8వ వార్డులోని బట్టువానికుంట నందు తడి చెత్త పొడి చెత్త మీద ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి అవగాహన కల్పించారు, డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. బట్టు వాని కుంట నందు రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించి పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు వీధి వ్యాపారులు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు. నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారుఈ కార్యక్రమంలో ఆర్ ఓ జి. శ్రీనివాసరావు కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సభ్యులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్

**హుజూర్‌నగర్ టౌన్,ఆగస్టు 6, ప్రభాతవార్త:**




ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధనలో భాగంగా తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త దివంగత ప్రొఫెసర్ జయశంకర్ అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ గుంటు పల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం హుజూర్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఆచార్య దివంగత కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జయశంకర్ చిత్రపటానికి ఇన్చార్జి ప్రిన్సిపల్ గుంటుపల్లి శ్రీనివాస్, సీనియర్ అధ్యాపకుడు బ్రహ్మచారి లు పూల మాలలు వేసి నివాళులర్పించా రు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ జయశంకర్ సార్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరా డిన తత్వాన్ని విద్యార్థులకు వివరించారు. కళాశాల తెలుగు అధ్యా పకులు మహేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో జయశంకర్ అన్ని వర్గాలను ఏకం చేసి రాజకీయ జేఏసీ ఏర్పాటులో ఆయన పాత్ర గొప్పదన్నారు.నీళ్లు, నిధులు నియామకాల విషయంలో ఉమ్మ డి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం వెనుక బాటు తనాన్ని ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ పై అవగాహన కార్యక్రమం

**హుజూర్‌నగర్ రూరల్, ఆగస్టు 6 ,ప్రభాతవార్త:**



19 సంవత్సరాల లోపు పిల్లలలో నులి పురుగులు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని ..వాటి నిర్మూలనకు ఆల్బెండజోలు మాత్రలు పిల్లలకు మింగించాలని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆగస్టు 11 నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అంగన్వాడి ,ఉపాధ్యాయులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ చిన్నారులు తిన్న ఆహారం నుండి రక్తంలోకి చేరాల్సిన పోషకాలను నులిపురుగులే పీల్చుకోవడంతో చిన్నారుల్లో ఎదుగుదల నిలిచిపోయి, రోగాల బారిన పడతారన్నారు. ఆకలి మందగించి ఒక్కోసారి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉంటుందన్నారు.ఇవి పరాన్న జీవులు కనుక పేగులను ఆవాసంగా మార్చుకొని వేల సంఖ్యలో గుడ్లు పెడతాయన్నారు. మల విసర్జన ద్వారా బయటకొచ్చి మన చుట్టూ పరిసరాల్లో వ్యాపిస్తాయన్నారు. మట్టిలో కలిసిపోయిన గుడ్లు తీవ్ర వాతావరణాన్ని సైతం తట్టుకొని ఏండ్ల తరబడి ఉంటాయని అన్నారు. నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల మాత్రలను 1 నుండి 2 సంవత్సరాల లోపు వారికి సగం మాత్ర, 2 నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఒక మాత్ర నిర్మించాలని సూచించారు. ఆగస్టు 11న మాత్రలు మింగనటువంటి వారికి, తిరిగి ఆగస్టు 18న మాపప్ డే కార్యక్రమం ద్వారా మింగించనున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ ,పబ్లిక్ నర్సింగ్ అధికారి నూర్జహాన్ బేగం ,ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ ,ఉదయగిరి శ్రీనివాస్ ఉపాధ్యాయులు , అంగన్వాడిలు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక శ్రీమంతాలు



*రాజాపేట ఆగస్టు 6 ప్రభాతవార్త*

తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం రాజాపేట సెక్టార్ లోని రేణిగుంట అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణ అధ్యక్షతన గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. అదేవిధంగా ఆరు నెలలు పూర్తయిన చిన్నారులకు అన్నప్రాసన కూడా చేయడం జరిగింది అనంతరం తల్లులందరినీ సమావేశపరిచి వారికి తల్లిపాల ప్రాముఖ్యతను, తల్లిపాలలో ఉండే పోషక విలువలను వారికి వివరించారు. అంగన్వాడీ టీచర్లు జ్యోతి దేవిక మాట్లాడుతూ ప్రతి ఒక్క తల్లి తన బిడ్డకు రెండు సంవత్సరాలు పూర్తయ్యే వరకు తప్పనిసరిగా తల్లిపాలన ఇవ్వాలని తల్లిపాలతో పాటు అనుబంధ పోషకారాన్ని తినిపించాలని అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పోషక ఆహారాన్ని సద్వినియోగం చేసుకొని తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తలు,గర్భవతులు, బాలింతలు ,తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వం మాదిరిగానే నేతన్నలకు ఉచిత కరెంటు అందించాలి

*రాజాపేట ఆగస్టు 6 ప్రభాతవార్త*

చేనేత మగ్గాలకు 200 యూనిట్లు,మరమగ్గాలకు 500 యూనిట్లకు ఆంధ్రప్రదేశ్ మాదిరిగా తెలంగాణ చేనేత మగ్గాలకు, మరమగ్గాలకు ఫ్రీ కరెంట్ ప్రస్తుత ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని జిల్లా పద్మశాలి సంఘ ఉపాధ్యక్షులు,బీజేపీచేనేత జిల్లా నాయకులు చల్లూరు తాజా మాజీ ఉపసర్పంచ్ బింగి.శ్రీనివాస్ బుధవారం డిమాండ్ చేశారు. అలాగే జాతీయ చేనేత దినోత్సవం విజయవంతం చేయాలి ఖిఖిభారతీయ జనతా పార్టీ చేనేత సెల్ ఆధ్వర్యంలో 07 ఆగష్టు న యాదగిరిగుట్ట లోజరిగే చేనేత దినోత్సవ సభ కు భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచేంద్రరావు హాజరవుతున్నారని విజయవంతం గురించి చర్చించారు. ఈ సభకు చేనేత బంధువులు అందరు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమం లో చేనేత, మరమగ్గాల, నాయకులు, కార్మికులు, మహేశ్వరం లక్ష్మి ౘపతి, పెంట రామకృష్ణ, పెంట దశరథ, ఘనపురం భావానందం, రాములు, సిద్దులు, నాగభూషణం, పెంట సత్యనారాయణలున్నారు

## ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామసభ



*రాజాపేట ఆగస్టు 6 ప్రభాతవార్త*

రాజపేట మండలంలో బుధవారం ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభ జరిగింది. ఉపాధి హామీ పథకం రాజపేట మండలంలో తేదీ 01 ఏప్రిల్ 2024 నుండి 31. మార్చి .2025 వరకు జరిగిన 618 పనుల పై సామాజిక తనిఖీ బృందాలు గ్రామాల్లో సామాజిక తనిఖీ నిర్వహించి తుది నివేదిక ను మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రజావేదిక నిర్వహించారు. రికార్డు రిజిస్టర్ల నిర్వహణ పూర్తి స్థాయిలో నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రైసైడింగ్ అధికారిగా అదనపు జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి సురేష్ పాల్గోన్నారు. ఈ కార్యక్రమం లో ఆసిస్టెంట్ విజిలెన్స్ అధికారి మందాడి ఉపేందర్ రెడ్డి , అసిస్టెంట్ విజలెన్స్ మేనేజర్ ఆదిత్యవర్ధన్, ఏంపిడిఓ నాగవేని , ఈసి కరుణాకర్ మండల ఉపాధి హామీ సిబ్బంధి సామాజిక తనిఖీ సిబ్బంధి పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారి సేవలో మాజీ కార్పొరేటర్

*యాదగిరిగుట్ట, ఆగస్టు 6 ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట శ్రీ లక్షీ ౘనరసింహ స్వామి వారిని పవిత్రోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం మూసాపేట 117 డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ బృందం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ముఖ మంటపంలో సువర్ణ పుష్పార్చన పూజలు చేశారు. అనంతరం వేద ఆశీర్వచన మంటపంలో అర్చక బృందం వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామి వారి విశేష వస్త్రం తో తూము శ్రవణ్ బృందానికి సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో బిజ్జాల నరేష్, తుకారాం, మనోజ్, కృష్ణ, మనోజ్ ఉన్నారు. విశేషమైన రోజు శ్రావణమాసంలో పవిత్ర ఉత్సవాల ముగింపు సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తూము శ్రవణ్ అన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



*ఆలేరు ఆగస్టు 6 ప్రభాతవార్త*

ఆలేరు మున్సిపల్ 6వ వార్డు క్రాంతి నగర్ లో ఇటీవల దండుగుల యాదగిరి అనారోగ్యంతో మృతి చెందడంతో 6 వ వార్డు కాంటెస్ట్ కౌన్సిలర్ అంగడి ఆంజనేయులు,5000/ వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్ 2000/వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఎ ఎజాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుళ్ళ నర్సింహులు, వల్లేపు ఉప్పలయ్య, ఆలేటి పాండు,వల్లెపు కుమార్, వల్లెపు శ్రీను, వల్లెపు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతు కుటుంబానికి మదర్ డైరీ సాయం

*రాజాపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త*

రాజపేట మండలం బేగంపేట పాల సొసైటీ సభ్యులు రైతు దేవి నర్సింలు ఇటీవల మరణించగా ఆ కుటుంబానికి బుధవారం మదర్ డైరీ తరఫున పదివేల రూపాయల సాయం అందజేశారు. ఇట్టి నగదును మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల సొసైటీ చైర్మన్ బొమ్మ గాని రామస్వామి, మాజీ ఎంపీటీసీ భోగ హరినాథ్, మాజీ మిల్కు సొసైటీ చైర్మన్ లు ఎడ్ల ఇంద్రారెడ్డి, తోట సత్తయ్య, డైరెక్టర్లు మూల లింగం నాగయ్య పల్లి నరహరి, చింతిగారి అంజయ్య, గోని వీరయ్య, పెద్దోళ్ళ రమేష్, దేవుళ్ళ పల్లి గణేష్ తదితరులున్నారు.

## కేంద్ర అభివృద్ధిపై ఇంటింటి ప్రచారం

*రాజపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త*



రేణికుంట గ్రామంలో భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షులు బండి శ్రీశైలం, కోర్కుప్పుల అంజయ్య ల ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వం నిధులతో గత 11 సంవత్సరాలుగా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వివరించారు. బి ఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ హామీలను మోసపూరిత విధానా లను ఆలంబిస్తున్నారని ప్రజలకు వివరించారు. వచ్చే స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి కి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బూర్గు శేఖర్ రెడ్డి, బండి సిద్ధులు, కర్రీ శ్రీశైలం, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ,గద్దర్ ల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి



*రాజపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన తొలి, మలి దశ ఉద్యమాల్లో క్రియాశీల భూమిక పోషించి తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచిన మహనీయులు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి ప్రజా యుద్ధనౌక గా పిలువ పెడుతున్న గద్దర్ ద్వితీయ వర్ధంతిలను పురస్కరించుకొని బుధవారం గాంధీ కూడలిలో అఖిలపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆ మానీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అంకిత భావంతో పని చేసి తెలంగాణ సమాజాన్ని చైతన్య పరచడంలో క్రియాశీల పాత్ర పోషించిన మహనీయుల జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ కోసమే తమ జీవితాలను అర్పించిన మహనీయుల జయంతి, వర్ధంతిలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ జయశంకర్, గద్దర్ ల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ సమాజం మరిన్ని పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ ఎన్ ఫౌండర్ ఎర్ర గోకుల నాగార్జున, బొంగోని ఉప్పలయ్య గౌడ్, బిఆర్ఎస్ మండల నాయకులు జూకంటి బాలస్వామి, బొడ్డు భాస్కర్, మండల కాంగ్రెస్ నేత బూరుగు రమేష్ గౌడ్, బిజెపి నాయకులు గణేష్ నాయక్, బిసి యువజన సంఘం నేత బూరుగు వెంకటేష్ పాల్గొన్నారు.




## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి

*తుర్కపల్లి, ఆగస్టు 6 ప్రభాత వార్త*



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కూరెళ్ళ గురవయ్య అనారోగ్యంతో మృతిచెందగా ఆయన పార్థవదేహానికి మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, నాయకులు పడాల చంద్రం, ఆకుల దేవయ్య, భూక్య రవీందర్ నాయక్, నరసింహారెడ్డి, తలారి శ్రీనివాస్, సింగం వెంకటేశం, పోగుల ఆంజనేయులు, లచ్చిరాం నాయక్, బోయిని సత్తయ్య, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## గ్రామీణ అభివృద్ధి లో కీలక పాత్ర కేంద్రానిదే

*తుర్కపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త*



గ్రామీణ అభివృద్ధిలో కీలకపాత్ర కేంద్రానిదేనని బిజెపి రాష్ట్ర నాయకుడు సుర్వి శ్రీనివాస్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంతోపాటు మల్కాపురం, చిన్న లక్ష్మాపురం, రామోజీ నాయక్ తండ, పెద్దతండ లో గ్రామీణ మహా సంపర్క్ అభ్యాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వేసిన సిసి రోడ్లు, అంగన్వాడీ కేంద్రాలు ,స్మశాన వాటికలు, డంపింగ్ యార్డు అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, రైతు వేదికలు ,ఎరువుల పైన సబ్సిడీలు కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే అందజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బొల్లు నరసింహ, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బానోతు శంకర్ నాయక్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి మేకల పాండు, గణేష్ నాయక్ ,రాము నాయక్, నరేష్ గౌడ్ ,మేకల ప్రసాద్, చిలేటి రాజు, నరసింహులు పాల్గొన్నారు

## నాగాయపల్లిలో మద్యపానం నిషేధం



*తుర్కపల్లి ,ఆగస్టు 6 ప్రభాత వార్త*

తుర్కపల్లి మండలం నాగాయపల్లి, నాగాయపల్లి తండాలో మద్యపానం నిషేధం చేసినట్లు గ్రామ ప్రజలు తీర్మానం చేశారు. మద్యం అమ్మితే లక్ష రూపాయల జరిమానా విధించనున్నట్లు తెలిపారు. గ్రామంలో ,తండాలో మద్యం అమ్మ రాదని మద్యానికి బానిసలై ఆర్థికంగా, విద్యాపరంగా, వెనకబడి పోతున్నామని ఎన్నో కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో చిందర వందర అవుతున్నారని అన్నారు. మద్యం సేవించి బాధ్యత లేకుండా ఇంట్లో ఆడవాళ్లను చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఇది గమనించిన గ్రామ ప్రజలు బుధవారం తీర్మానం చేశారు. గ్రామంలోని యువకులు, ప్రజల సమక్షంలో బహిరంగంగా అన్ని షాపులకు సూచనలు చేశారు .ఇట్టి నిర్ణయానికి అతిక్రమించిన చట్టపరమైన చర్యలకు అర్హులని, లక్ష రూపాయల జరిమానా విధిస్తామని గ్రామ పెద్దలు గ్రామ యువకులు ప్రజలు తీర్మానించుకున్నారు





# శ్రీ సంతోషిమాత జన్మదిన వేడుకలకు సర్వం సిద్ధం

*సూర్యాపేట టౌన్, ఆగస్ట్ 06, ప్రభాతవార*

_:శ్రీ విఘ్నేశ్వరుని మానస పుత్రిక శ్రీ సంతోషిమాత జన్మదిన వేడుకలకు సర్వం సిద్ధం చేశారు.3 రోజుల పాటు అత్యంత వైభవో పేతంగా జన్మదిన వేడుకలు జరుపనున్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీ సంతోషి మాత ఆలయం 1995 జులై నెలలో ప్రతిష్టించుకొని ఆనాటి నుండి నేటి వరకు సూర్యాపేట జిల్లా నుండే కాకుండా పరిసర జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్ నుండి సైతం భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించేందుకు వస్తుంటారు.నేటి నుండి 3 రోజుల పాటు వేడుకలునేటి నుండి ఈ నెల 9 శనివారం వరకు త్రయాహిక దీక్షగా శ్రీ సంతోషిమాత జన్మదినం(రాఖీ పౌర్ణమి) వేడుకలు ఘనంగా నిర్వహించుటకు దేవాలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. కార్యక్రమ వివరములునేడు గురువారం ఉదయం 11 గంటలకు కలశ స్థాపనతో పూజలు ప్రారంభమై ఉదయం సాయంత్ర రుద్ర హోమం,లలితా హోమం, ఈనెల 8 శ్రావణ శుక్రవారం సందర్భంగా ఉదయం ఎనిమిది గంటలకు ఉదయం 10 గంటలకు రెండు బ్యాచ్ లుగా భక్తుల సౌకర్యార్థం వరలక్షీ ్మ వ్రతం నిర్వహించనున్నారు. శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక అభిషేకంతో పాటు అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్రానికి ప్రత్యేక పూజలు, ఉద్యాపన వ్రతం, సామూహిక వడిబియ్యం, సాయంత్రం వైభవలక్షి ్మ వ్రతం, పవళింపు సేవా కార్యక్రమం



నిర్వహించనున్నారు. ఈ నెల 9 శనివారం అమ్మవారి జన్మదినం(రాఖీ పౌర్ణమి)ఈనెల 9 శనివారం రాఖీ పౌర్ణమి అమ్మవారి జన్మదిన సందర్భంగా తెల్లవారుజాము 6 గంటల నుండి 8 గంటల వరకు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు భక్తుల సమక్షంలో అమ్మవారికి రాఖీ కట్టి,రాఖీ ఉత్సవం నిర్వహించి భక్తులు ఒకరినొకరు రాఖీలు కట్టుకొనున్నారు. పుట్టినరోజు పురస్కరించుకొని ఉద్యాపన వ్రతం, సామూహిక వడిబియ్య కార్యక్రమం, మహా పూర్ణాహుతి నిర్వహించనున్నారు. రాత్రివేళ అమ్మవారికి నామకరణ మహోత్సవం, పవళింపు సేవ కార్యక్రమం నిర్వహించి జన్మదిన వేడుకలు పరిసమాప్తి చేయనున్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తరించండిమూడు రోజులపాటు జరిగే ఈ జన్మదిన వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తరించాలని సంతోషిమాత దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశ గుప్తా బ్రాహ్మ0డ్ల పల్లి మురళీధర్ తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే పూజా కార్యక్రమంలు దేవాలయం ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ, సహాయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ, అశోక్ మిశ్రా ల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించనున్నారు. పూజల వివరముల కొరకు దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం సెల్: 6305560356 ను సంప్రదించవచ్చు..

## కొత్త బస్టాండ్ నుంచి శంకర్ విలాస్ సెంటర్ వరకు షాప్ బోర్డులను తొలగింపు

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 06, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్న ప్రజలకు, వాహనదారులకు ఉపశమనం కలిగించే విధంగా సూర్యాపేట మున్సిపల్ సిబ్బంది, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం సమన్వయంతో కలిసి ట్రాఫిక్ సమస్య నుంచి ప్రజలను విముక్తి కలిగిస్తున్నారు. ఈ బోర్డులు తొలగించడం పట్ల పట్టణ ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అలాగే దంతాలపల్లి సూర్యాపేట రోడ్డు మీదుగా సూర్యాపేటకు వచ్చే మార్గంలో విపరీతంగా భారీ వాహనాలు పోలీస్ సిబ్బంది రోడ్డు డైవర్షన్ చేయక పోవడంతో అనవసరంగా వాహనాలు పట్టణంలోకి ప్రవేశించి ట్రాఫిక్



సమస్యను సృష్టిస్తున్నాయి దానివల్ల దుమ్ము, ధూళి తో పాటు ట్రాఫిక్ సమస్యతో సూర్యాపేట పట్టణానికి రోజుకు వేలాదిమంది తమ సొంత పని నిమిత్తం వస్తుంటారు. కాబట్టి భారీ వాహనాలను డైవర్షన్ చేసి ప్రజలకు ఉపశమనం కలిగించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు

## అనాథ ఆడపిల్లలకు కలెక్టర్ ఆర్థిక చేయూత



*తుంగతుర్తి. ఆగస్టు 6. ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన తడకమళ్ళ రాములమ్మ క్యాన్సర్ తో బాధపడుతూ మూడు సంవత్సరాల క్రితం మృతి చెందగా ఇటీవల భర్త తడకమళ్ళ వెంకన్న అనారోగ్యంతో ఇటీవల కన్నుమూశారు. వారి ఇద్దరు ఆడపిల్లలు అనాథలుగా మారారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ బుధవారం రూ.10వేల ఆర్థిక సాయం పంపారు. తహశీల్దార్ దయానందం, ఎంపీడీవో శేషు కుమార్, సీడీపీఓ శ్రీజలు కలిసి ఆడపిల్లలకు రూ.10వేలు తండ్రి దశదినకర్మకు ఆర్థిక సాయం కింద అందించారు. అదేవిధంగా పెద్దకూతురు ఉమా ఉన్నత చదువు కోసం, చిన్న కూతురు శ్రీజను గురుకుల పాఠశాలలో చేర్పించడంతోపాటు ఇల్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆడపిల్లలు ఇద్దరు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మడిపెద్ది శ్రీనివాస్, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 6*

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ వెళ్లే కార్మికులను ముందస్తు అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని అరెస్టులతో ఉద్యమాలని ఆపలేరని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న అన్నారు. బుధవారం మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ సిఐటియు పిలుపు మేరకు చలో హైదరాబాద్ విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు మండల కార్మికులను పోకుండా ముందస్తు అరెస్టు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా పోలిస్ స్టేషన్ ఆవరణలో ధర్నా నిర్వహించి మాట్లాడుతూ అధికారంలోకి రాకముందుకు కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని వేతనాలు 10000 రూపాయలు నిర్ణయిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని విమర్శించారు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కనీస వేతనం అమలు చేయాలని పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని అడుగుతున్న కార్మికులపై పోలీసులతో ఉద్యమాలను అంచివేయాలని చూస్తున్న ప్రభుత్వ ఆలోచన మానుకోవాలని అరెస్టులతో ఉద్యమాలని ఆపలేరని అన్నారు మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సకాలంలో బిల్లులు వేతనాలు రాక ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టలేక కుటుంబాలు గడపలేక కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు వేతనాలు వెంటనే చెల్లించాలని కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా బిల్లులు వేతనాలు చెల్లించాలని వంటకు అవసరమైన గ్యాస్ పూర్తిగా ప్రభుత్వమే ఉచితంగా ప్రతి పాఠశాలకు అందజేయాలని కొత్త మెనుకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా కార్మికులకు పదివేల రూపాయల వేతనం అమలు చేయాలని ప్రతీ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ముందస్తు అరెస్టు అయిన వారిలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు చింత సంగీత,అండాలు, అరుణ జ్యోతి, దండు లక్ష్మమ్మ,మేడి లక్ష్మమ్మ, కలపెల్లి కలమ్మ,పట్ల వసంత,సంగీత, కృష్ణమ్మ,అలివేలు,అండాలు, లక్ష్మమ్మ తదితరులు ఉన్నారు.

## రావులపల్లి ఎక్స్ రోడ్డు తండాలో ఘనంగాతీజ్

*తుంగతుర్తి . ఆగస్టు 6. ప్రభాతవార్త:*



గోర్ బంజారా లు లంబాడీలు నిర్వహించుకునే తీజ్ ఉత్సవాలు తండాలో ఘనంగా జరుపుకున్నారు.ఈ ఉత్సవాలను గిరిజనలు సాంప్రదాయబద్ధంగా తొమ్మిది రోజులపాటు నిర్వహించనున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో నిర్వహించే ఈ పండుగ ప్రకృతి ఆరాధన పండుగగా గిరిజనులు భావిస్తారు. గిరిజనులు ఈ సందర్భంగా గోధుమ విత్తనాలను ఒక బుట్టలో ఉంచి అవి మొలకలు వచ్చిన తర్వాత వాటిని పూజిస్తారు. పంటలు బాగా పండాలని వివాహం కానీ గిరిజన యువతులకు తమకు మంచి భర్త దొరకాలని తన కుటుంబం అష్టాఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో తులతూగాలని కోరుతూ సేవాలాల్ మహారాజ్ మేరా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గోరు బంజారా లు మాత్రమే చేసే ఉత్సవంలో 9వ రోజు తీజ్ దేవతలను నిమజ్జనం చేస్తారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఎస్సై బి సుమలత గ్రామ పెద్దలు గుగులోతు నందు, గుగులోతు రామకృష్ణ ,గోపియా ,వెంకన్న ,రాజారాం ,లక్ష ్మ ,హరి ,సుధాకర్ ,సురేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

*నూతనకల్ ఆగస్టు06 ప్రభాతవార్త.*



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించార. సందర్భంగా ఎంపీడీవో సునీత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్తగా, మన నీళ్లు, నిధులు,నియామకాలు మనకే కావాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ ఎంతో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శశికళ పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.. చీ

## సరస్వతీ కటాక్షంతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోగలం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 6*

చదువుల తల్లి సరస్వతి దేవి అనుగ్రహంతో విద్యార్దులు తమ జవితాలలో ఉన్నత శిఖరాలను చేరుకోగలరని, అందుకు అమ్మ అనుగ్రహంతో పాటు వారి కృషి ప్రయత్నం కూడా ఎంతో అవసరమని అన్నారు రేగట్టె రేణుకా భూపాల్ రెడ్డి దంపతులు.బుధవారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వారి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన సరస్వతి విగ్రహంను ప్రతిష్ఠాపించారు.అదే విధంగా నూతనంగా నిర్మించిన సాంస్కృతిక కళా వేదిక ప్రారంభోత్సవాని ఘనంగా నిర్వహించిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిధులుగా హాజరయి మండల విద్యాధికారి కూకుట్ల నర్సింహ్మాతో కలిసి ప్రారంభోత్సవాన్ని గావించారు.జిల్లా పరిషత్ హై స్కూల్ లోనే చదువుకొని ఈరోజు ఉన్నత స్థాయిలో ఉన్న చెరువుగట్టు వాస్తవ్యులు మాజీ సర్పంచ్,ప్రముఖ న్యాయవాది రేగట్టే భూపాల్ రెడ్డి,అదే స్కూల్ లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న రేగట్టే రేణుక దంపతులు స్కూల్ లో సరస్వతి దేవి మందిరం మరియు కళా వేదిక నిర్మించడానికి ముందుకు రావడం ఎంతో విశేషం అని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హిమజ అన్నారు.సాగర్ల సైదులు, మాజీ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య,పిఏసియస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి, గ్రామ ప్రముఖులు కొండూరు శంకర్, సాగర్ల సైదులు,మేకల రాజిరెడ్డి,మేడి శంకర్,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,విద్యార్థిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు,యువకులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి:ఎస్ఐ

చింతపల్లి,6ఆగస్టు,(ప్రభాతవార్త):

ప్రయాణ సమయాలలో రోడ్డు భద్రతపై వాహనదారులు,ప్రజలు,విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి అన్నారు.బుధవారం జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు ఎస్ఐ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మాల్ విటినగర్ సిరి ఫంక్షన్ హాల్‌లో జిల్లా నేర నియంత్రణ సిబ్బంది,పోలీస్ కళా బృందం వైద్య సిబ్బందిచే కలిసి విద్యార్థులకు, డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు,రోడ్డు భద్రత,మైనర్ డ్రైవింగ్,మాదకద్రవ్యాల వినియోగంవల్ల కలిగే ప్రమాదకారకాలు, సైబర్‌నేరాలు,సిపిఆర్ పరీక్షలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రామ్మూర్తి మాట్లాడుతూ వేగం కన్నా ప్రాణం మిన్న అన్న సంగతిని వాహనదారులు తెలుసుకోవాలని రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని సూచించారు.ఆర్టీసి బస్సు డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా వారి



గమ్యస్థానాలకు చేర్చాలన్నారు.వాహనాలతో రోడ్డెక్కేటప్పుడు తమపై ఆధారపడి కుటుంబాలు జీవిస్తున్నాయనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు.హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా,మద్యం సేవించి వాహనాలు నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం వంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తాయని అన్నారు.దీనిపై విస్తృతంగా అవగాహనసదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధుస్తున్నామని,అయినప్పటికీ ప్రమాదాలు జరుగుతుండటం బాధకరమన్నారు.



జీరో యాక్సిడెంట్‌లే లక్ష్యంగా డ్రైవర్లు పనిచేస్తే మన్యం ప్రమాదరహిత జిల్లాగా మారుతుందని అన్నారు.ఈ విషయాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులతోపాటు ఇతరులకు కూడా అర్థమయ్యేలా చెప్పాలని ఎస్ఐ సూచించారు. 540మంది ఇంటర్,డిగ్రీ కళాశాల విద్యార్థులు, స్థానిక డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నేర నియంత్రణ సిబ్బంది,పోలీస్ జాగృతి కళాబృందం,108వైద్య సిబ్బంది,వాహనదారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పని చేయాలి:డిఎల్పివో

చింతపల్లి,6ఆగస్టు,(ప్రభాతవార్త):

గ్రామీణ ప్రాంత ప్రజలకు గ్రామస్థాయి అధికారులు అందుబాటులో ఉండి సమన్వయంతో పని చేయాలని డిఎల్పివో శంకర్‌నాయక్ సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఓటర్ జాబితాను వార్డులవారిగా ఎలాంటిపొరపాట్లు లేకుండా సిద్ధం చేయాలన్నారు.ప్రభుత్వం ఎప్పుడు ఎన్నికలు నిర్వహించినా అధికార యంత్రాంగం గ్రామస్థాయి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు.పంచాయతీ కార్యదర్శులు ప్రస్తుత వానాకాలం సీజన్ కావడంతో ప్రతిరోజు గ్రామాల్లో పర్యటించి మురుగు కాల్వలను శుభ్రం చేయించాలని అన్నారు.గ్రామ పంచాయతీలకు సంబంధించిన పూర్తిస్థాయి నివేదికలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని కార్యదర్శులకు సూచించారు. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు



చేపట్టాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుజాత,అన్ని గ్రామాల కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ జేఏసీ పాదయాత్రను జయప్రదం చేయాలి

హాలియా, (ప్రభాత వార్త, ఆగస్టు 6:

ఈనెల 12న శ్రీకాంత్ చారి చౌరస్తా నుండి అమరుల స్థూపం వరకు జరిగే విశ్వకర్మ జేఏసీ పాదయాత్రని జయప్రదం చేయాలి ని విశ్వకర్మ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాయబండి పాండురంగ చారి పిలుపునిచ్చారు. బుధవారం హాలియా మండల కేంద్రంలో విశ్వకర్మ జేఏసీ సమావేశం జరగబోయే పాదయాత్ర కరపత్రాలను విశ్వకర్మ సంఘ నాయకులతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాండురంగ చారి మాట్లాడుతూ విశ్వకర్మ ఈ రాష్ట్రంలో 10 శాతంగా ఉన్న సంపద సృష్టించే వాళ్లకి వికేంద్రికరన్లో లో మాత్రం శూన్యం చేసిన పాపం పాలకుల దేనని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. తెలంగాణ కోసం జీతాన్ని జీవితాన్ని త్యాగం చేసిన తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్ అసెంబ్లీ ఆవరణలో నిలువెత్తు కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని, తెలంగాణ అమరుడు శ్రీకాంత్ చారి విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని, విశ్వబ్రాహ్మణ సహకార సొసైటీ కార్పొరేషన్ లో జనాభా ప్రాతిపదిక నిధులు కేటాయించి పాలకమండలి



ఏర్పాటు చేయాలని, విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవం భవనానికి 10 కోట్లు కేటాయించి నిర్మాణం చేపట్టాలని జరగబోయే స్థానిక ఎన్నికలకు మా వాటా మాకు ఇవ్వాలని, 50 సంవత్సరాల నిండిన ప్రతి విశ్వకర్మ బిడ్డకు వృత్తి భరోసా కింద పెన్షన్ 5000 రూపాయలు ఇవ్వాలని తదితర సమస్యలతో పరిష్కారం కొరకు ఈ నెల 12వ తేదీన జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో విశ్వకర్మ జేఏసీ వైస్ చైర్మన్ బొడ్డుపల్లి కోటేశ్వర చారి, నాగార్జునసాగర్ నియోజకవర్గ చైర్మన్ పోలోజు వెంకటాచారి, హాలియా మండల అధ్యక్షుడు కాతోజు ఎల్లయ్య చారి, గౌరవాధ్యక్షులు సొనగంటి సాగరాచారి, కంచోజుకృష్ణమాచారి, పోలోజు అంజయ్య చారి, బొడ్డుపల్లి వెంకటాచారి, సంఘ నాయకులు మెరుపోజు శ్రీనివాసాచారి, వోరువాల సత్యనారాయణ చారి, మునగాల జానకి రాములుచారి, తవుడోజు యాదగిరి చారి, బాణాల నాగాచారి, కాతోజు పరిపూర్ణాచారి, మునగాల రామాచారి, అన్న భీమోజు సైదాచారి, సోనగంటి మనిభూషణ చారి, బొడ్డుపల్లి సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన గుత్తా

చిట్యాల రూరల్, ఆగస్టు 06, ప్రభాతవార్త

:ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన పలువురు బాధిత కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి బుధవారం పరామర్శించారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన బెలిజ శివసాయి, గుండగోని నరేష్ ఇటీవల మృతి చెందారు. అదే గ్రామానికి చెందిన కుంభం నారాయణ అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. ఈమేరకు మండలి చైర్మన్ గ్రామంలోని ఆయా కుటుంబాల నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. చైర్మన్ వెంట చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, కాంగ్రెస్ గ్రామశాఖ



అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్దన్, జనపాల శ్రీను, మర్రి రమేష్, కురుపటి లింగయ్య, పాకాల దినేష్, ఉయ్యాల నరేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు



చౌటుప్పల్, ఆగస్టు 6 (ప్రభాతవార్త)

తెలంగాణ సిద్ధాంత కర్త స్వర్గీయ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. తంగడపల్లిలోని ఆయన విగ్రహానికి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఆయన తెలంగాణ ఉద్యమంలో చూపిన ఉద్యమ స్ఫూర్తిని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. వేడుకల్లో మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, పట్టణ అధ్యక్షులు బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఊడుగు మల్లేశంగౌడ్, చిన్నం బాలరాజు, మల్లేశం, మున్నా, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టెక్నాలజీ కేంద్రంగా హైద్రాబాద్ జయేష్ రంగన్

చౌటుప్పల్, ఆగస్టు 6 (ప్రభాతవార్త)



ప్రపంచ స్థాయి టెక్నాలజీకి నేడు హైద్రాబాద్ కేంద్ర బిందువుగా మారిందని తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక అధికారి జయేష్ రంజన్ అన్నారు. హైద్రాబాద్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చిన ప్రయాణం-కృత్రిమ మేధస్సు (ఏఐ) పాత్ర అనే అంశంపై స్వతంత్ర సినీ దర్శకుడు యాదాద్రి జిల్లా చౌటుప్పల్ పట్టణానికి చెందిన దోనూరి జయభరత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంగన్‌తో చర్చించారు. టి-హబ్‌లో జరిగిన ఈ సమావేశంలో హైద్రాబాద్‌లో స్టార్టప్‌లు, టెక్నాలజీ రంగం, కృత్రిమ మేధస్సు ఆధారిత వ్యాపారాలు ఎలా వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి అన్న అంశాలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా జయేష్ రంజన్ మాట్లాడుతూ ఏఐ ద్వారా ఆరోగ్యం, పాలన, సృజనాత్మక రంగాల వరకు విస్తరించే అభివృద్ధి సాధించాలనేది మా ల్యోం అన్నారు. సినీ దర్శకుడు జయభరత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ ఒక టెక్ సిటీ మాత్రమే కాదు. సాంస్కృతికంగా కూడా సృజనాత్మకతతో నిండిన నగరం అన్నారు. ఈ చర్చ నగరాన్ని ప్రపంచ సాథయి ఇన్నోవేషన్ హబ్‌గా నిలబెట్టడంలో విధానకర్తలు, సృజనాత్మక రంగాల మధ్య భాగస్వామ్యానికి నాంది పలికిందన్నారు.

## ఆరోగ్యం సరిగ్గా లేక ఇంటి నుంచి తప్పించుకెళ్లిన భర్త

చౌటుప్పల్, ఆగస్టు 6 (ప్రభాతవార్త)



ఆరోగ్యం సరిగ్గా లేక మల విసర్జన కోసం అర్ధరాత్రి సమయంలో ఇంట్లో నుంచి వెళ్లిన భర్త తిరిగి ఇంట్లోకి రాకపోవడంతో ఆందోళన చెందిన భార్య పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన బుధవారం చౌటుప్పల్‌లో చోటు చేసుకుంది. నల్లగొండ జిల్లా మాల్ మండలం యావారం గ్రామానికి చెందిన పాశం వంశీ సెంట్రింగ్ పనులు చేస్తూ జీవనం సాగించేవాడు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నెల 4వ తేదీన నల్లగొండలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యం చేయించుకునేందుకు భార్య పాశం శ్రీలతతో కలిసి వెళ్లారు. వైద్యం చేయించుకున్న తర్వాత ఆస్పత్రిలో చేరాలని వైద్యులు సూచించారు. లగేజీ తీసుకుని వస్తామని చెప్పి శ్రీలత తల్లిగారి ఊరు అయిన చౌటుప్పల్‌కు వచ్చారు. చౌటుప్పల్‌లోపే బంగారిగడ్డ ప్రాంతానికి చెందిన తల్లిగారి ఇంట్లో ఉన్న సమయంలో ఈ నెల 5న తెల్లవారు జామున బాత్రూంకు వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిన భర్త ఇంటికి తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన శ్రీలత పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

వార్త



# వృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలి

*భువనగిరి రూరల్ ఆగస్టు 6 ప్రభాత వార్త:*

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు సూచనల మేరకు బుధవారం న్యాయ సేవ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని రాయగిరి సహృదయ వయోవృద్ధుల ఆశ్రమంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో వయోవృద్ధులకు డాక్టర్లు వైద్య సేవలు, రక్త పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులను సరఫరా చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ వయోవృద్ధులకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రతినెల ఉచిత వైద్య సేవలు అందించి, మందులు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి వి మాధవిలత మాట్లాడుతూ వయోవృద్ధులు ఒంటరి వారు కారని రాజ్యాంగంలో వారికి ఉండే హక్కులను కాపాడటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, న్యాయ సలహాలపై అవగాహన కల్పించి వారి సంక్షేమానికి, ఆరోగ్య భద్రతకు భరోసా కలిగిస్తామని అన్నారు. వయోవృద్ధుల ఆశ్రమాలు




నిర్వహిస్తున్నటువంటి వారు తగిన సమాచారాన్ని, వృద్ధుల ఆరోగ్య స్థితిగతులను తమ శాఖకు తెలియజేసి వారి సంరక్షణకు, ఆరోగ్య భద్రతకు మరింత సేవలు అందించే విధంగా దోహదపడాలని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా మానసిక వైద్య అధికారి డాక్టర్ ప్రీతిస్వరూప్ , ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుమన్ కళ్యాణ్, బొల్లేపల్లి పి హెచ్ సి డాక్టర్లు యామిని, మురళి, వైద్య సిబ్బంది ఇస్తారి, విజయ, ఎల్లమ్మ, మంగమ్మ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై సమీక్ష సమావేశం

*అడ్డగూడూరు, ఆగస్టు 06 ప్రభాత వార్త:*

రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి బుధవారం కార్యాలయ అధికారులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో వేరువేరుగా సమీక్ష సమావేశం నిర్వహించారు. జయశంకర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ఆమె నివాళులర్పించారు. అనంతరం పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. పాఠశాల బోధన తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య, ఎంపీఓ ప్రేమలత, పలు శాఖల అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 6 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎనలేని కృషి చేసిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సదాస్మరణీయుడని ఎంపీడీఓ జె రాముల నాయక్ అన్నారు. బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ సార్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ ఎ లోకేశ్వర్ రెడ్డి, ఏపీఓ రమేష్ గౌడ్, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందేలా బోధన కొనసాగించాలి

*బీబీనగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త:*

విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందేలా బోధన ఉపాధ్యాయులు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మండలంలోని గూడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలల్లో లైబ్రరీని, సైన్స్ ల్యాబ్ పరిశీలించారు. ల్యాబ్ లో ఉన్న పరికరాలను నిశితంగా పరిశీలించారు. విద్యార్థులు రెగ్యులర్ ప్రాక్టికల్ చేస్తుంటారా అని అడిగి తెలుసుకున్నారు. స్కూల్ లో ఎంత మంది విద్యార్థిని,విద్యార్థులు ఉన్నారని, అందులో 10 వ తరగతి విద్యార్థుల సంఖ్య ఎంత మంది ఉన్నారని ఆరా తీశారు.10 వ తరగతి విద్యార్థులతో కలిసి బయాలజీ క్లాస్ వినడం జరిగింది.విద్యార్థులు అందరికీ క్లాస్ బాగా అర్థమవుతున్నాయని విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. ఇప్పటి నుండే విద్యార్థులను పరీక్షలకి ప్రిపేర్ అయేలా బోధన చేయాలని, సబ్జెక్టులలో వెనకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి అలాంటి వారి పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.



పదవ తరగతి లో ఈ సంవత్సరం కూడా 100 శాతం ఉత్తీర్ణత వచ్చిన విద్యార్థులకు సైకిల్ బహుమతి గా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పదవ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకొని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

# చత్రపతి యువసేన అధ్యక్షునిగా సంతోష్

*బొమ్మలరామారం ఆగస్టు 6 ప్రభాతవార్త:*



బొమ్మలరామారం మండల కేంద్రంలోని చత్రపతి యువసేన నూతన అధ్యక్షునిగా రెండవసారి ఏకగ్రీవంగా ఆరే సంతోష్ యూత్ సభ్యులు ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఆరే సంతోష్ మాట్లాడుతూ గ్రామంలో తమ యూత్ తరఫున సేవా కార్యక్రమాలు చేస్తామని వినాయక ఉత్సవాలు కాకుండా గ్రామంలో జరిగే ప్రతి పండుగకు తమ యూత్ సభ్యులు వాలంటీర్ గా పని చేస్తారని ముఖ్యంగా మండల కేంద్రంలో కొంగుబంగారంగా కొలిచే గట్టు మైసమ్మ తల్లి అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తామని ఇప్పటివరకు అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యామని మునుముందు కూడా భాగస్వాములు అవుతామని అన్నారు.గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకుంటారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో దంతపల్లి వంశీధర్ రెడ్డి రాంపల్లి మహేష్ గౌడ్ రాంపల్లి ప్రవీణ్ గౌడ్ , మర్రి శ్యాంసుందర్ రెడ్డి గుర్రాల రామిరెడ్డి సానాల సామ్రాట్. మేకల ధనరాజ్. దాసరి సాయికుమార్ యాదవ్. ముఖ్యర్ల గణేష్ యాదవ్. గుండోజు భూపాల్ తదితరులు పాల్గొన్నారు...

# తల్లిపాల వారోత్సవాలు

*అడ్డగూడూరు, 06 ప్రభాత వార్త:*

మండలంలో కోటమర్తి అంగన్వాడి కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏఎన్ఎంలు చల్ల వెంక టరమణ, గీతా మాట్లా డుతూ.. తల్లులు బిడ్డ పుట్టిన వెంటనే ఎలాంటి పానీయాలు పట్టి ంచవద్దని జన్మించిన గంటలోపు మురుపాలు పట్టిచలాన్నారు. దీంతో బిడ్డ రోగనిరోధక శక్తిని పెంచుతుందని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, అంగనవాడి టీచర్లు ఎండి సుల్తానా, బూర్గుల భాగ్యలక్షి ్మ, వడ్డీ సంధ్య ,ఆయాలు షఫియా, మనీషా తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# ఆలయాల వద్ద పరిశుభ్రతకు సహకరించాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 6*



ఇటీవలి నార్కట్‌పల్లి పట్టణంలో పునర్‌నిర్మితమైన గ్రామ దేవతల గుడుల పరిసరాల వద్ద ఎప్పటికప్పుడు పరిశుభ్రత కొరకు సహకరించానలి గ్రామపంచాయితీ కార్యదర్శిని ఆలయాల కమిటి సభ్యులు కోరారు. బుధవారం గ్రామపంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శిని కలిసి ఆలయాలవద్ద పరిశుభ్రతకు సిబ్బందికి సూచించాలని కోరారు. అదే విధంగా సాంప్రదాయంగా వస్తున్న "బోనాల పండుగ" గురించి నార్కట్పల్లి గ్రామ పెద్దలు ఈవోను కలిసి చర్చించారు. ఈ విషయమై ఆయన సానుకూలంగా స్పందించి, గత సాంప్రదాయాలను అనుసరిస్తానని, పరిసరాలను పరిశుభ్రంగా చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, మాజీ ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, ముత్యాలమ్మ గుడి చైర్మన్ రాధారపు భిక్షపతి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్, గ్రామ పెద్దలు మిరియాల రాములు, ప్రజ్ఞాపురం రాములు, ఖమ్మంపాటి రాములు, మిరియాల యాదయ్య, జిల్లా ప్రవీణ్ కుమార్ (చిన్న) తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య కుటుంబంలో వికసించిన విద్య కుసుమం

*గుండాల, ఆగస్టు 6 ప్రభాతవార్త :*



సామాన్య నిరుపేద కుటుంబంలో వికసించిన ఓ విద్యా కుసుమం ఐఐటి పాట్నాలో అడుగు పెట్టింది . విద్యాభ్యాసం నుంచి ఉన్నత శిఖరాలకు ఎదగాలనే లక్ష ్యసాధనలో యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం తుర్కలశాపురం గ్రామానికి చెందిన జక్కుల ఉదయశ్రీ యాదవ్ జెఈఈ మెయిన్స్‌లో 99.10 శాతం స్కోరు సాధించింది .ఆమె స్వరం మోనంగా ఉండొచ్చు, కానీ కలలు లక్ష ్యసాధనను చేదించడంలో ఉదయశ్రీ పట్టు వదలని విక్రమార్కుల ముందుకు పోతున్నారు .కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. చదువంటే శ్రద్ధ, లక్ష ్యమంటే దీక్ష, మరి విజయం అంటే ఉదయశ్రీ దే.ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో 99.10 శాతం స్కోరు సాధించి దేశవ్యాప్తంగా ఆల్ ఇండియా ర్యాంకుల్లో 3000 స్థానాన్ని దక్కించుకుంది. ఈ విజయం ద్వారా ఆమె ఐఐటీ పట్నా లో కంప్యూటర్ సైన్స్ విభాగంలో సీటు పొందింది గ్రామమంతా ఆమెను ముద్దుగా 'ఐఐటీ అమ్మాయి' అని పిలుచుకుంటోంది. స్థానికనా యకుల ౧,ఉపాధ్యాయులు, తాతలు – ప్రతి ఒక్కరూ ఆమెను ఇంటికొచ్చి అభినందించడం ఒక పండుగలా మారింది.

# ఆచార్య జయశంకర్ సార్ కు ఘన నివాళులు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 6*

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ ఆర్ద్రతను,ఆర్తిని,అక్షరీకరించి ఆత్మగౌరవ నినాదంగా ఉద్యమ భూమికను సిద్ధపరచిన తాత్వికుడని కీర్తించారు.వారు తెలంగాణ ఉన్నత విద్య మరియు ఉద్యమంలో చెరగని ముద్ర వేశారని అన్నారు.వారి స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ఆచార్య కొప్పుల అంజిరెడ్డి,ఆచార్య ఆకుల రవి,ఆచార్య రేఖ,డా॥రూప,డా॥మారం వెంకట రమణారెడ్డి,డా॥లక్ష్మీప్రభ,డా॥రమావత్ మురళి,జి.నరసింహ,డా॥శ్రవణ్ తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు

*భువనగిరి, ఆగస్టు 6 ప్రభాతవార్త:*

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం. హనుమంత రావు అధికారులను ఆదేశించారు. సోమవారం మినీ మీటింగ్ హాల్ లో అన్ని శాఖల అధికారులతో స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు లతో కలసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్ల పైవివిధ శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమీక్షి ంచారు. ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక, వి ఐపిలు, అధికారులకు, ఇతరులకు అనుకూలంగా సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి , హ్యాండ్లూమ్, మత్స్యశాఖ, హార్టికల్చర్, మెప్మా, వైద్య, శిశు సంక్షేమ, సంక్షేమ శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని, జిల్లా గ్రామీణాభివృద్ధి, హార్టికల్చర్ అగ్రికల్చర్, అటవీ, విద్య, ఆర్టీసీ సివిల్ సప్లై ఎలక్ట్రిసిటీ హౌసింగ్ శాఖలు శకటాల ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతిబింబించేలా స్టాల్స్, శకటాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు



ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ ,భువనగిరి ఆర్డిఓ కృష్ణా రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి.నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామలింగం, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సుదర్శన హోమములు,పారాయణములు

*మేళ్లచెరువు ఆగష్ట్ 6 ప్రభాతవార్త*



స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామిఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకృష్ణ



ఆలయంలో బుధవారం శ్రావణ మాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా సుదర్శన హోమములు, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, అభిషేకములు, మంగళహారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచాం ్యులు,మోప ానకృష్ణమాచాం ్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసు దేవాచార్యులు,బట్టర్ శేషు,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్‌కుమారాచార్యులు,పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తల్లిపాల వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది

*మేళ్లచెరువు ఆగష్ట్ 6 ప్రభాతవార్త*

మండలంలోని రామాపురం అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం జరిగిన తల్లి పాల వారోత్సవాల కార్యక్రమాలలో ఐసిడిఎస్ అధికారులు హబీబున్నీసా, దేవిశెట్టి రమణ మాట్లాడుతూ తల్లిపాల వల్ల చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం, మంచి తెలివితేటలు, వ్యాధి నిరోధకశక్తి లభిస్తుందని అన్నారు. చిన్నారులకు6 నెలల వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని, తల్లిపాలు అమృతంతో సమానమని అన్నారు. పోతపాలు, డబ్బాపాలు చిన్నారులకు త్రాగించకూడదని, పోతపాలు వల్ల అనేక ఆరోగ్యాలు వస్తాయని, పోతపాలు చాలా ప్రమాదకరమని అన్నారు. ప్రతి తల్లి శివులకు రోజుకు 8 సార్లు తగ్గకుండా శిశువులకు తల్లి పాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమాలలో కనకవ ్మ,సుగుణ,వ ంరియమ్మ,శ్రీవిద్య, ,జ ్యోతి,కైలా, పూలాభాం ు,కలావతి, సుఖీ భాయి, వరలక్ష్మి,వెంకటరమణతోపాటు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# బ్లాక్ మెయిల్కు లొంగను పరిష్కారానికి సిద్ధం

## త్రీ మెన్ కమిటీ క్లీన్ చిట్ ఇచ్చినప్పటికీ కక్ష సాధింపు చర్యలు

## కష్టకాలంలో ఆర్థిక సహకారం అందించినప్పటికీ కృతజ్ఞత లేదు.

*కోదాడ, ఆగస్టు 6 ,ప్రభాతవార్త :*

గత 15 సంవత్సరాలుగా పలువురు తన వ్యాపార, విద్యాసంస్థలను అబాసు పాలు చేస్తూ తనను, తన కుటుంబ సభ్యులను మానసిక హింసకు గురి చేస్తున్నారని, అయితే తాను వారి బ్లాక్ మెయిలింగ్ కు తలవంచేది లేదని సానుకూల పరిష్కారానికి మాత్రం తాను సిద్ధంగా ఉన్నానని పారిశ్రామికవేత్త, కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ స్పష్టం చేశారు. బుధవారం తన కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2006లో కళాశాల నిర్వహణకు తప్పుడు అనుమతులు తెచ్చిన గింజల రమణారెడ్డి, కే వి బి పి కుమార్ లు ఇప్పుడు తనపై తప్పుడు దృవపత్రాలతో కళాశాల అనుమతి తెచ్చానని ఆరోపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. అయితే తాను ఏఐసీటీఈ కి తప్పును సరిదిద్ది వాస్తవ దృపత్రాలను సమర్పించాన ని, అయినప్పటికీ తనపై వ్యక్తిగతంగా కక్ష సాధిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. గతంలో వారు ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులలో ఆర్థిక సాయం అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఏఐసిటీఈ కి ,జేఎన్టీయూ విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తూ తనను ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. ఈ అంశాలపై నిజనిర్ధారణగా ఏఐసిటిఈ ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసిందని, దాని ఎదుట ఇరువురము అభిప్రాయాలను స్పష్టం చేశామని సదరు కమిటీ వారు కావాలని కళాశాలపై ఆరోపణలు చేస్తున్నట్టు స్పష్టం చేసినట్లు నివేదికను విలేకరులకు చూపించారు. హైకోర్టులో సైతం తనకు సానుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. చివరకు నా కుటుంబాన్ని మట్టు పెట్టేందుకు హైదరాబాదు నుండి కోదాడకు వస్తున్న నేపథ్యంలో జాతీయ రహదారిపై తన వాహనాన్ని నిలిపి అద్దాలు పగలగొట్టి, పెప్పర్ స్ప్రే చల్లి దాడి చేశారని, చివెంల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులుఇప్పటివరకు చర్యలు తీసుకోలేదన్నారు. గతంలో కాంతారావు పై జరిగిన దాడిలో తన ప్రమేయం లేకున్నప్పటికీ కేసులో ఇరికించారని పేర్కొన్నారు. మహిళఇంజనీరింగ్ కళాశాలను నిబద్ధతగా నిర్వహిస్తున్నానని, ఉమ్మడి జిల్లాలో ఎక్కడా లేనివిధంగా ప్రతి సంవత్సరం నూరు శాతం సీట్లు భర్తీ కావడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ప్రతి విద్యా సంవత్సరం అడ్మిషన్ల సమయంలో వీరు తప్పుడు ఆరోపణలు చేయటం పరిపాటిగా మారిందన్నారు. వారు తాను చేసే ప్రతి పనికి అడ్డు తగులుతూ నష్టం చేస్తున్నారని పేర్కొన్నారు. తమ విద్యాసంస్థలపై చేసిన ఆరోపణలు తప్పని ప్రతి సందర్భంలోనూ అధికారులు తేల్చి చెప్పారన్నారు. తనపై వ్యక్తిగత ఆర్థిక ఆరోపణలు చేస్తున్న గింజల రమణారెడ్డి కే వి బి పి కుమార్ .వెంపటి వెంకటేశ్వరరావు లు తమ వద్ద ఉన్న ఆధారాలతో నిజాయితీగల మధ్యవర్తుల సమక్షంలో సమస్యను పరిష్కరించుకునేందుకు గురు, శుక్రవారం లో కోదాడలోని తన మిల్లు ఆవరణలో కుటుంబ సమేతంగా సిద్ధంగా ఉంటానని విలేకరులకు స్పష్టీకరించారు. వెంపటి వెంకటేశ్వరరావు గురువారం సంబంధిత వ్యాపారాలకు సంబంధించిన, గతంలో పెద్దమనుషులుగా వ్యవహరించిన వారితో, శుక్రవారం రమణారెడ్డి సంబంధిత సంస్థలకు సంబంధించి గతంలో పెద్దమనుషుల గా వ్యవహరించిన వారితో రావాలన్నారు.



# పి అర్ టి యు నూతన కార్యాలయం ప్రారంభం

నేరేడుచర్ల ,ఆగస్ట్ 6 ,ప్రభాతవార్త: నేరేడుచర్ల లో పి ఆర్ టి యు నూతన కార్యాలయాన్ని మండల శాఖ అధ్యక్షులు యడవెల్లి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి బట్టు మధు పిఆర్ టీ యు సీనియర్ నాయకులు చల్లా ప్రభాకర్ రెడ్డి లుమాట్లాడుతూ మండలంలో పిఆర్ టీ యు సంఘం ఉపాధ్యాయుల ఉత్తమ సేవల కోసం నూతన కంప్యూటర్ ప్రింటర్లను కార్యాలయంలో



అందుబాటులో ఉంచి కంప్యూటర్ లో అనుభవజ్ఞులైన బి సత్యనారాయణ రెడ్డి పి శ్రీధర్ గుండ్రెడ్డి సైదిరెడ్డి ఫైలింగ్, ఐటీ, మెడికల్ బిల్లులు, జీపిఎఫ్ పార్ట్ బిల్లులు తదితర సేవలందించినట్లు తెలిపారు, ఉపాధ్యాయులకు సంబంధించిన సేవ లో పిఆర్ టీ యు అగ్రభాగాన ఉందని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కట్టా శ్రీనివాస్ రెడ్డి కందిమల్ల సైదులు రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ దీప్లా నాయక్ రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్రీనివాస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చందమల్ల వెంకన్న జిల్లా ఉపాధ్యక్షులు కీసర ప్రసాద్ జిల్లా కార్యదర్శి రావు సత్యనారాయణ పోలిశెట్టి శ్రీధర్ మండల అసోసియేట్ అధ్యక్షులు మూలగుండ్ల వెంకటరెడ్డి మండల కార్యదర్శి ధరావత్ నాగయ్య పి ఆర్ టి యు సీనియర్ పొన్నం రవి రావిరాల శ్రీనివాస్ జయప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జిల్లావ్యాప్తంగా రాపిడ్ రెస్పాన్స్ టీమ్ లఏర్పాటు

### జిల్లా వైద్యాధికారి పి. చంద్రశేఖర్

నేరేడుచర్ల,ఆగస్టు 6, ప్రభాతవార్త : సీజనల్ వ్యాధుల పట్ల సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికరి పి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాల సీజన్ లో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్న ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జిల్లా స్థాయిలో రేపిడ్ రెస్పాన్స్ టీమ్ లనుఏర్పాటు చేసినట్లు, ఏ ప్రాంతంలోనైనా సీజనల్ వ్యాధులు వ్యాపిస్తే సమాచారం అందిస్తే వెంటనే ఈ టీములు స్పందించి తగు చికిత్సలు అందజేసినివారణ చర్యలు చేపడతారని తెలిపారు, సీజనల్ వ్యాధుల పట్ల ఆరోగ్యశాఖ సిబ్బంది పంచాయతీ మున్సిపల్ సిబ్బంది సహకారంతో అప్రమత్తంగా ఉండాలని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు,



ఇటీవల జిల్లాలో ఆస్పత్రు లో ప్రసవాల కేసులు తగ్గాయని వీటి పెంపుకై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు,నేరేడుచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ తో పాటు నలుగురు స్టాఫ్ నర్స్ అందుబాటులో ఉన్నారన్నారు. సరిపడినన్ని ఔషధాలు, రక్త పరీక్షలు నిర్వహించేందుకు తగిన సామాగ్రి కూడా ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా జనవరి నెల నుండి నేటి వరకు 16 డెంగ్యూ కేసులు నమోదయ్యాయని ఎటువంటి మరణాలు చోటు చేసుకోలేదన్నారు. మలేరియా చికెన్ గునియా లాంటి వ్యాధులు నమోదు కాలేదన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖతో ప్రతివారం సమీక్షా సమావేశం నిర్వహిస్తూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అప్రమత్తం చేస్తున్నారని అన్నారు.గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్యం పై ప్రభుత్వ ఉపాధ్యాయులను పంచాయతీ సెక్రటరీలను అప్రమత్తం చేస్తున్నామని అలాగే ఆశా కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారని అన్నారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో 100 పడకల ఆసుపత్రి సేవలు అవసరమని విలేకరులు కోరగా ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామన్నారు. పాలకీడు మండలం ఏర్పాటైనప్పటికీ వైద్యాధికారిని నియమించలేదని అడగగా త్వరలో నియమిస్తామని తెలిపారు, జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు, బి ఆర్ఎస్ నాయకుడు రాపోల్ నవీన్ ఆసుపత్రుల్లో మెరుగైన సదుపాయాలు కల్పించాలని, ఎన్ఎస్ బాటిల్ లు అందుబాటులో ఉంచాలని డిఎం హెచ్ ఓ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ నాజియా, వైద్యాధికారిణి పున్న నాగిని, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సల్వాది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# దూది వెంకటాపురంలో కలెక్టర్ గ్రామసభ, పల్లెనిద్ర

రాజాపేట ఆగస్టు 6 ప్రభాత వార్త గ్రామాలలో ప్రజల సమస్యలు స్వయంగా తెలుసుకోవడానికే పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టామని జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు చెప్పారు. రాజాపేట మండలం లో దూది వెంకటాపురంలో బుధవారం పల్లె నిద్ర చేసిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు.... పల్లె నిద్ర కార్యక్రమం లో భాగంగా బుధవారం రాజాపేట మండలం లోని దూది వెంకటాపురం గ్రామంలో పల్లె నిద్రలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. రెవిన్యూ, హౌసింగ్, సివిల్ సప్లై, వైద్య, జిల్లా గ్రామీణాభివృద్ధి, అటవీ, శిశు సంక్షేమ, ఎలక్ట్రిసిటీ, రోడ్లు, పంచాయితీ, లీడ్ బ్యాంక్, మిషన్ భగీరథ, ఎక్సైజ్, వ్యవసాయ,



పశు వైద్య, మత్స్యశాఖ, వివిధ శాఖ లు సాయంత్రం వేళ జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,జిల్లా అధికారులందరూ గ్రామంలోని ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడుతూ వారి సమస్య లను స్వయంగా అడిగి తెలుసుకున్నా రు. కొన్ని సమస్యలను ఇక్కడికి అక్కడే తీర్చడం జరిగింది. ప్రభుత్వం అమలు చేస్తున్నా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును మహిళలతో కలెక్టర్ స్వయంగా మాట్లాడారు. లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం వంటి పథకాలు అందాయా అని అడిగి తెలుసుకున్నారు. అనర్హులేవరైనా మిగిలారా అని ఆరా తీశారు.ఈ సమావేశంలో దూది వెంకటాపురం గ్రామంలో గ్రామస్థులు వాళ్ల గ్రామంలో ఉన్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.గ్రామానికి ఉదయం , సాయంత్రం బస్ సౌకర్యం లేదు అని గ్రామస్థులు కోరడంతో వెంటనే గుట్ట డిపో డీఎం కి ఫోన్ చేసి బస్సు సౌకర్యం కల్పించాలని సూచించారు. గ్రామంలో పీర్ల కొట్టం వద్ద తుప్పు పట్టిన కరెంటు పోల్ తో వర్షం వచ్చినప్పుడు దారి వెంట వెళ్లే వారికి షాక్ కొడుతుంది అని తెలిపారు కరెంటు డిఈ వెంటనే ఆ సమస్య పరిశీలించి ఇనుప పోల్ మార్చి సిమెంటు పోల్ వేయాలి అని చెప్పారు. గ్రామంలో మొత్తం 24ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయి అని కలెక్టర్ గారు గ్రామస్తులకు తెలిపారు.గ్రామంలో విద్యుత్ సమస్య ఉందని చెప్పడంతో మీ గ్రామానికి కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ కూడా మంజూరు అయింది త్వరలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేస్తారని తెలిపారు. గ్రామంలో కోతులు, కుక్కల బెడద ఎక్కువగా ఉందని గ్రామస్థులు తెలుపడంతో పరిష్కరిస్తానని



చెప్పారు. గ్రామంలో కొత్తగా 33 రేషన్ కార్డు లు వచ్చాయని,మొత్తంగా గ్రామస్థులు అందరికీ సన్న బియ్యం పంపిణీ చేసామని తెలిపారు. ప్రైమరీ స్కూల్ లో వాష్ రూం సరిగా లేవు అని చెప్పడంతో కొత్త వాటిని నిర్మిస్తామని చెప్పారు గ్రామానికి వెటర్నరీ సబ్ సెంటర్ లేక పశువులకి సంబంధించి రోగాలు వచ్చినప్పుడు చికిత్స కోసం దూరం వెళ్ళాలి గ్రామస్థులు తెలుపడంతో కొత్త సబ్ సెంటర్ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తాను అని తెలిపారు కొంతమంది బ్యాంకు మేనేజర్స్ ఇబ్బంది పెడుతున్నారు అని గ్రామస్తులు తెలుపగా సమస్య పరిష్కారిస్తామని తెలిపారు గౌడ కులస్తులకి త్వరలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారితో కాటమయ్య కిట్స్ పంపిణీ చేయిస్తామని చెప్పారు గ్రామ ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ , 10 లక్షవరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ , 500 రూపాయల కే గ్యాస్ సిలిండర్, రైతు రుణ మాఫీ ,రైతు భరోసా, సన్న బియ్యం ,కొత్త రేషన్ కార్డ్స్ పంపిణీ పట్ల ఆనందం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, జిల్లా అటవీ శాఖ అధికారి పద్మజ, జడ్పీ సీఈవో శోభారాణి, జిల్లా వైద్యాధికారి మనోహర్, జిల్లా పంచాయతీ అధికారి సునంద, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రామస్వామిని పరామర్శించిన జిల్లా కార్యదర్శి

రాజాపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త రాజాపేట మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన సిపిఐ మాజీ మండల కార్యదర్శి చెదురుపు రామస్వామి ప్రమాదానికి గురై చికిత్స పొందిన సందర్భంగా యాదాద్రి సిపి పార్టీ జిల్లా కార్యదర్శి జ్ఞానాల దామోదర్ రెడ్డి బుధవారం పరామర్శించారు. తొందరగా ఆయన కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. పరామర్శించిన వారిలో అసిస్టెంట్ సెక్రటరీ బోలగాని సత్యనారాయణ, చంద్రయ్య, ఎండి ఇమ్రాన్, మండల కార్యదర్శి చిగుర్ల లింగం, మూలపోచయ, బాబు, వెంకటయ్య ఉన్నారు.

# బొందుగులలో విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

రాజాపేట ఆగస్టు 6 ప్రభాతవార్త విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందింది. ఈ ఘటన మండలంలోని బొందు గుల గ్రామంలో బుధవారం ఉదయం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన రైతు బాదిని శ్రీను కు చెందిన ఎద్దు బుధవారం ఉదయం మేత మేస్తున్న సమయంలో ట్రాన్స్ఫార్మర్ కు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు విలువ సుమారు నలభై వేలు ఉంటుంది. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఎలాంటి రక్షణ లేకపోవడంతోనే ఇలా జరిగిందని రైతు వాపోయాడు. ఇలాంటి ఘటనలు జరగకుండా విద్యుత్ శాఖ సరైన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం



మఠంపల్లి. ఆగస్టు 06 ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

నాంపల్లి,6 ఆగస్టు,ప్రభాతవార్త:



మండలంలోని రాందాస్ తండా,జాన్ తండా గ్రామంలో 33/11కెవి సబ్ స్టేషన్‌ను మంగళ వారం మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో నెలకొన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ప్రజా ప్రభుత్వంలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్‌రెడ్డి,జిల్లా నాయకులు,మాజీ ఎంపిపి పూల వెంకటయ్య,మాజీ జెడ్పీటీసి వెలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి,జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతిరెడ్డి,రాందాస్ తండా,నరసింహులగూడెం తాజా మాజీ సర్పంచ్‌లు నీలిమ రవినాయక్,కాటం వెంకటయ్య,బెల్లంకొండ నాగరాజు,జాన్‌తండా గ్రామశాఖ సుధాకర్ నాయక్ జములా నాయక్,నాంపల్లి టౌన్ అధ్యక్షులు పానగంటి వెంకట్ గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నేతల కొండలు,మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి,సుదర్శన చారి,యూత్ కాంగ్రెస్ నాయకులు గాదెపాక నాగరాజు,చత్రపతి,కోరె శివ,భిక్షం,మండల నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.